# మన జనప్రగతి

తెలుగు దినపత్రిక

నిజం మా ధర్మం | వార్త మా వంతు | అభివృద్ధి మా లక్ష్యం

సంపుటి : 6 సంచిక : 150 పేజీలు : 8 వెల : రూ.2/- శుక్రవారం 26 జూన్ 2026 వైఎస్సార్ కడప

Circulated by Kadapa, Ananthapur, Chittor, Vishakapatanam, Srikakulam, Elluru, Thirupathi, Ongole, Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool


# జల వివాదాలను పరిష్కరించుకుందాం

## -తుంగభద్ర గేట్ల ప్రారంభం చరిత్రలో నిలవాలి

**పంచాయితీలు కాదు...పరిష్కారాలు ముఖ్యం**

**మూడు రాష్ట్రాల పరిధిలో సమస్యలకు పరిష్కారం చూపాలి**

**కేంద్రమంత్రి పాటిల్ దీనిని అవకాశంగా తీసుకోవాలి**

**తుంగభద్రలో 15 టిఎంసిలకు 5 టిఎంసిలే అందుతున్నాయి**

**మునీరాబాద్ బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి**





**బళ్లారి,మన జనప్రగతి జూన్ 25:** తుంగభద్ర నది ఒడ్డున.. బళ్లారి వేదికగా జరిగిన ఈ సమావేశం అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదానికి శాశ్వత పరిష్కారం చూపిస్తుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. తుంగభద్ర ప్రాజెక్టుకు ఏర్పాటు చేసిన 33 నూతన గేట్ల ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు.'తుంగభద్ర గేట్ల పునరుద్ధరణ ముహూర్తం చరిత్రలో నిలిచిపోతుంది. 3 తరాల సమస్యలను 33 గేట్ల పునరుద్ధరణ పరిష్కరించబోతోంది. బళ్లారి, కర్నూలు, అనంతపురం, పాలమూరు సమస్యలు తీరుస్తుంది. తక్కువ మాట్లాడటం. అత్యంత వేగంగా పనిచేయడం సీఆర్ పాటిల్ ప్రత్యేకత. అలాంటి వ్యక్తి.. కేంద్ర జల్‌శక్తిశాఖ మంత్రిగా మిగతా2లో...

# ప్రాజెక్టులు ఆధునిక దేవాలయాలు

## - వాటిని పరిరక్షిస్తేనే భవిష్యత్



**గంగా, గోదావరి, కావేరి నదుల అనుసంధానం జరగాలి**

**నెలల్లో 33 గేట్ల పునరుద్ధరించాం: సీఎం చంద్రబాబు**

**బళ్లారి,మన జనప్రగతి జూన్ 25:**దేశంలో నదుల అనుసంధానం తన కలల ప్రాజెక్టు అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. గంగా, గోదావరి, కావేరి నదుల అనుసంధానం జరగాలని పేర్కొన్నారు.రాయలసీమలోని పలు ప్రాంతాలకు సాగునీరు.. మరికొన్ని ప్రాంతాలకు తాగునీరు అందిస్తున్న ప్రాజెక్టు తుంగభద్ర అని వ్యాఖ్యానించారు. తుంగభద్ర డ్యామ్ 70 ఏళ్ల చరిత్ర ఉన్న ప్రాజెక్టు అని తెలిపారు. తుంగభద్ర తల్లికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నా.. అందరూ రైతులకూ నమస్కారాలు అంటూ సీఎం చంద్రబాబు కన్నడలో ప్రసంగించారు. ప్రాజెక్టు నిర్వహణ బాగుంటేనే భవిష్యత్తు తరాలకు మేలు జరుగుతోందని చెప్పారు. 6 నెలల్లో తుంగభద్ర ప్రాజెక్టు 33 గేట్ల పునరుద్ధరించామని వివరించారు. తమిళనాడుకు నీళ్లు ఇవ్వాలని 1983లో నిర్ణయం తీసుకున్నామని చెప్పుకొచ్చారు. నీటి సమస్యల పరిష్కారానికి కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ కృషి చేస్తున్నారని ప్రశంసించారు. ఇవాళ ముగ్గురు సీఎంలు కలవడం చరిత్రాత్మకమని చెప్పుకొచ్చారు. ఎల్‌నినో వల్ల కొన్ని ప్రాంతాల్లో కరవు సమస్య ఉందని తెలిపారు. నీరు ఉంటేనే చరిత్ర, నాగరికత అని.. ప్రాజెక్టులు ఆధునిక దేవాలయాలని చంద్రబాబు మిగతా2లో...

# సర్ ప్రక్రియపై రాజకీయాలు తగవు

**- ఇది రాజ్యాంగబద్ధ ప్రక్రియ మాత్రమే**

**- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టీకరణ**



**హైదరాబాద్,మన జనప్రగతి జూన్ 25:**రాజ్యాంగబద్ధమైన సర్ పక్రియను రాజకీయం చేయొద్దని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. 'సర్ పక్రియ ఒక చట్టబద్ధమైన, రాజ్యాంగబద్ధమైన పక్రియ మాత్రమేనని, మిగతా2లో...

# డ్వాక్రా మహిళలకు చంద్రబాబు మోసం : వైఎస్ జగన్ ధ్వజం



**అమరావతి,మన జనప్రగతి జూన్ 25:** ఏపీలో డ్వాక్రా మహిళలకు ఇచ్చిన హామీలు కూటమి సర్కార్ అమలు చేయక పోవడం వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుందని వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మిగతా2లో...

# వెనిజులాలో భూ ప్రళయం

**వెనిజులాను వణికించిన వరుస భూకంపాలు**

**39 సెకన్ల వ్యవధిలోనే రెండు భారీ భూప్రకంపనలు**

**నేలమట్టం అయిన భారీ భవనాలు..ఇళ్లు, భవన సముదాయాలు**

**ప్రాథమిక సమచారం మేరకు 32 మంది మృతి**

**దాదాపు శతాబ్దకాలం తరవాత అతిపెద్ద భూకంపంగా నమోదు**

**అత్యవసర పరిస్థితి ప్రకటించిన అధ్యక్షురాలు రోడ్రిగేజ్**



**కారకాస్,మన జనప్రగతి జూన్ 25:** వెనిజువెలాలో కేవలం నిమిషం తేడాలో రెండుసార్లు భారీ భూకంపం వణికించింది. బుధవారం స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం ఆరు గంటల సమయంలో వెనిజువెలాలో రెండుసార్లు భూమి కంపించింది. తొలుత రిక్టర్ స్కేల్‌పై తీవ్రత 7.2 కాగా, ఆ తర్వాత 7.5 తీవ్రతతో భూ ప్రకంపనలు నమోదు అయ్యాయి. ఆ భూకంపాల ధాటికి భారీ బిల్డింగ్‌లు నేలమట్టం అయ్యాయి. లా గౌరియా ప్రాంతం తీవ్రంగా ప్రభావానినికి గురైంది. అయితే ఆ భూకంపాల వల్ల 32 మంది మృతిచెందగా, 700 మంది గాయపడినట్లు ఆ దేశ తాత్కాలిక అధ్యక్షురాలు రోడ్రిగేజ్ తెలిపారు. డజన్ల సంఖ్యలో బిల్డింగ్‌లు కూలాయని, వీలైనంత వరకు అందర్నీ రక్షిస్తున్నామని, రెస్క్యూ ఆపరేషన్ చేపట్టామని, లా గౌరియా మిగతా2లో...




# స్థానిక ఎన్నికల్లో విజయం సాధించాలి

**- అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి**

**- కార్యకర్తలకు సిఎం చంద్రబాబు దిశానిర్దేశం**

**మంత్రాలయం,మన జనప్రగతి జూన్ 25:** మరో మూడు నెలల్లో జరగనున్న స్థానిక ఎన్నికల్లో తెదేపా ఘన విజయం సాధించాలని ఆ పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు శ్రేణులకు పిలుపునిచ్చారు. కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం మాధవరంలో తెదేపా శ్రేణులతో ఆయన సమావేశమ య్యారు. కర్ణాటకలోని హోసపేటలో మిగతా2లో...



# ఎపిలో క్రియేటివ్ ఎకానమీ విప్లవం

**జూలై నెలలో మెగా ఫిల్మ్ వర్క్‌షాప్**

**యువతకు ఆధునిక సినీ సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ**

**సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి**

**అమరావతి,మన జనప్రగతి జూన్ 25:**నవ్యాంధ్రలో సరికొత్త 'క్రియేటివ్ ఎకానమీ విప్లవం'కు శ్రీకారం చుట్టనున్నట్లు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. రాష్ట్రంలోని స్థానిక యువత ప్రతిభను ప్రోత్సాహించడంతో పాటు.. యువతకు ఆధునిక సినీ సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ అందించేందుకు ప్రభుత్వం మిగతా2లో...

# రాష్ట్రపతితో హోంమంత్రి అమిత్ షా భేటీ

## - మంత్రివర్గ విస్తరణపై జోరందుకున్న ఊహాగానాలు



**న్యూఢిల్లీ,మన జనప్రగతి జూన్ 25:**రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కేంద్ర హోంమంత్రి అమిత్ షా తాజాగా భేటీ అయ్యారు. రెండు రోజుల క్రితమే ప్రధాని మోదీ రాష్ట్రపతిని కలిశారు. ఈ నేపథ్యంలో నేడు అమిత్ షా కూడా రాష్ట్రపతితో భేటీ కావడం రాజకీయ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ రేపుతోంది. త్వరలోనే కేంద్ర మంత్రివర్గ మిగతా2లో...

# స్థానిక ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్‌లకు కృషి

## - బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత వెల్లడి



**అమరావతి,మన జనప్రగతి జూన్ 25:**రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్‌కు కృషి చేస్తామని బీసీ సంక్షేమశాఖ మంత్రి సంజీవరెడ్డిగారి సవిత తెలిపారు. రూ.500 కోట్ల సాస్కి నిధులతో ఎంజేపీ గురుకులాలకు శాశ్వత భవనాలు నిర్మించనున్నట్టు చెప్పారు. కొత్తగా మరో 10 బీసీ గురుకులాలను ఏర్పాటు చేస్తామన్నారు. రూ.1000 కోట్లతో ఆదరణ 3.0 పథకాన్ని అమలు మిగతా2లో...

మన జనప్రగతి
తెలుగు దినపత్రిక
నిజం మా ధర్మం | వార్త మా పంతు | అభివృద్ధి మా లక్ష్యం

26 - 06 - 2026

# జల వివాదాలను పరిష్కరించుకుందాం

(మొదటి పేజీ తరువాయి)

ఉండటంతో ఏపీ, తెలంగాణ, కర్ణాటకలో సాగు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని సంపూర్ణంగా విశ్వసిస్తున్నానని అన్నారు. నీటి సమస్యలు పరిష్కరించకపోవడంతో నీరంతా సముద్రంలో కలుస్తున్నాయి. రాజోలిబండ డైవర్షన్ స్కీమ్‌లో పాలమూరుకు కేటాయించిన 15 టీఎంసీలలో కేవలం 5 టీఎంసీలు మాత్రమే వాడుకోగలుగుతున్నాం. దాదాపు 10 టీఎంసీల నీరు మా వరకూ రావట్లేదు. రాజోలిబండ సమస్యను సీఆర్ పాటిల్, చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తుంగభద్ర గేట్ల పునరుద్ధరణ పనులు చరిత్రలో నిలుస్తాయని తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పాలమూరు వలసల గురించి తనకు అవగాహన ఉందని తెలిపారు. మూడు రాష్ట్రాల కరువు జిల్లాలకు ఇది పరిష్కారం చూపబోతోందని పేర్కొన్నారు. గురువారం తుంగభద్ర డ్యాం కొత్త స్పిల్ వే గేట్లు ప్రారంభించాక, కర్ణాటక కొప్పల్ జిల్లా మునీరాబాద్ బహిరంగ సభలో సీఎంలు రేవంత్‌రెడ్డి, చంద్రబాబు, డీకే శివకుమార్ పాల్గొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. కర్నూలు, అనంతపురం రైతుల సమస్యలు తనకు తెలుసు అని చెప్పుకొచ్చారు. మనందరి కష్టాలు, సమస్యలు తెలిసిన నాయకుడు చంద్రబాబు అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశంసించారు. మూడు రాష్ట్రాల మధ్య నీటి సమస్య పరిష్కారానికి అడుగులు పడుతున్నాయని తెలిపారు. నీటి సమస్యలు పరిష్కరించుకోకపోవడంతో నీరు సముద్రం పాలవుతోందని చెప్పారు. మూడు రాష్ట్రాల మధ్య నీటి చర్చలు ఓ కొలిక్కి వచ్చాయని అన్నారు. తుంగభద్ర నుంచి 10 టీఎంసీల నీరు తమకు రావడం లేదని చెప్పారు. ద రైతులకు న్యాయం జరగాలని తాము ఆశిస్తున్నామని అన్నారు. చరిత్రలో ఈరోజు సువర్ణ అక్షరాలతో నిలిచిపోతుందని తెలిపారు. తమకు పంచాయితీలు వద్దని.. పరిష్కారం కావాలని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రాయలసీమ, తెలంగాణలోని లక్షలాదిమంది రైతుల సమస్యకు తుంగభద్ర గేట్ల పునరుద్ధరణ పరిష్కారమని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. నీటి సమస్యను పరిష్కరించకపోవడంతోనే పాలమూరు వాసులు వలసలు వెళ్లాల్సి వస్తోందని అన్నారు. నీటి సమస్యలు ఓ కొలిక్కి వచ్చాయని.. తెలంగాణకు రావాల్సిన నీటి వాటాపై కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో చర్చించామని తెలిపారు. తుంగభద్రలో పూడికతీతకు సంబంధించిన వ్యవహారంపై కేంద్రమంత్రితో చర్చించామని అన్నారు. తుంగభద్ర నది ఒడ్డున జరిగిన చర్చలు అంతరాష్ట్ర జల వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపుతాయని తెలిపారు. ఏపీ, తెలంగాణ, కర్ణాటక నీటి సమస్యను సీఆర్ పాటిల్ దృష్టికి తీసుకెళ్లామని చెప్పుకొచ్చారు. ఆయన ఈ సమస్యకు పరిష్కారం చూపిస్తారనే నమ్మకం తమకు ఉందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# వెనిజులాలో భూ ప్రళయం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో పరిస్థితి భయానకంగా ఉందని అధ్యక్షురాలు రోడ్రిగేజ్ తెలిపారు. దేశ రాజధాని కారకాస్‌కు పశ్చిమ దిశలో 168 కిలోమీటర్ల దూరంలో ఉన్న కరీబియన్ తీరంలోని మోరన్ ప్రాంతంలో భూకంప కేంద్రం ఉన్నట్లు అమెరికా జియోలాజికల్ సర్వే ప్రకటించింది. సుమారు 22 కిలోమీటర్ల లోతులో భూమి కంపించినట్లు పేర్కొన్నారు. దాదాపు శతాబ్ద కాలం తర్వాత వెనిజువెలాలో భారీ భూకంపం సంభవించింది.మృతుల సంఖ్య లక్ష వరకు చేరుకునే అవకాశాలు ఉన్నట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే పేర్కొన్నది. వెనెజువెలాను బుధవారం నాడు వరుస భూకంపాలు 39 సెకన్ల వ్యవధిలోనే రెండు భారీ భూకంపాలు సంభవించి తీవ్ర విధ్వంసాన్ని సృష్టించాయి. కరేబియన్ తీరంలోని మోరోన్ పట్టణానికి పశ్చిమాన 21 కిలోమీటర్ల దూరంలో 7.2 తీవ్రతతో మొదటి భూకంపం వచ్చింది. అదే పట్టణానికి సుమారు 45 కిలోమీటర్ల దూరంలో క్షణాల వ్యవధిలోనే 7.5 తీవ్రతతో మరో భూకంపం సంభవించింది. ఈ ఘటనలో 10 వేల నుంచి లక్ష మంది వరకూ ప్రాణాలు కోల్పోయి ఉండొచ్చని యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే అంచనా వేసింది. అలాగే వేల మంది ప్రజలు గాయపడి ఉండొచ్చని తెలిపింది. భూకంపాలతో అనేక భవనాలు నేలమట్టం కాగా, ప్రజలు భయంతో పరుగులు తీస్తున్న అనేక వీడియోలు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి.మొదటి భూకంపం వచ్చినప్పుడు ఒక్కసారిగా పెద్దపెద్ద భవనాలు కూలిపోవడం ప్రారంభమయ్యాయి. అనేక చిన్నచిన్న ఇళ్లు నేలమట్టం అయ్యాయి. ఏం జరుగుతుందో గ్రహించి, ప్రాణరక్షణ కోసం ప్రజలు పరిగెత్తే లోపే అంతకంటే ఎక్కువ తీవ్రతతో రెండో భూకంపం వచ్చింది. దీంతో భారీ విధ్వంసం జరిగింది. కొన్ని భారీ భవనాలు కూలిపోగా, మరికొన్ని బిల్డింగులు ఊగిపోయాయి. కొన్ని ఇళ్ల పైకప్పులు కూలిపోగా, శిథిలాల కింద అనేక మంది చిక్కుకుపోయారు. దీంతో తమ ప్రాణాలను, కుటుంబ సభ్యులను కాపాడు కునేందుకు స్థానికులు తీవ్ర ప్రయత్నాలు చేశారు. మరోవైపు వెనెజువెలాలోని సైమన్ బొలివర్ అంతర్జాతీయ విమానాశ్రయం పైకప్పు కూలిపోయింది. దీంతో విమానాశ్రయంలోని టెర్మినల్ మొత్తం దుమ్ముతో నిండిపోయింది. కొంతమంది ప్రయాణికులు తమ లగేజీ పట్టుకుని ప్రాణభయంతో బయటకు పరుగులు తీశారు. మరికొంతమంది లోపలే ఓ ఫుడ్ కౌంటర్ వద్ద ఆశ్రయం పొందారు. మొత్తం దుమ్ముతో నిండిపోతున్నా ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని అక్కడే ఉండిపోయారు. తీరప్రాంత నగరమైన లా గువైరాకు సంబంధించిన మరో వీడియో వెలుగులోకి వచ్చింది. వరుస భూకంపాలతో కూలిపోయిన భవనాలు, గాలిలోని దుమ్ము, నిర్మానుష్యంగా మారిన రహదారులు ఆ వీడియోలో కనిపించాయి.వెనెజువెలా రాజధాని కారకాస్‌లోనూ భారీ విధ్వంసం జరిగింది. అనేక భవనాలు నేలమట్టం అయ్యాయి. స్థానికులు ప్రాణభయంతో కేకలు వేసిన దృశ్యాలు ఆవేదన కలిగిస్తున్నాయి. మరో వీడియోలో ఓ వ్యక్తి తన పెంపుడు కుక్కల ప్రాణాలు కాపాడిన దృశ్యాలు కనిపించాయి. కూలిపోయిన తమ ఇంటి నుంచి అతి కష్టం మీద కుటుంబ సభ్యులను కాపాడుకున్నాడు బాధితుడు. ఆ తర్వాత తన రెండు కుక్కలనూ ప్రాణాలతో బయటకు తీసుకువచ్చాడు.ఇలాంటి అనేక వీడియోలు ప్రపంచవ్యాప్తంగా ప్రజలను కంటతడి పెట్టిస్తున్నాయి. మరోవైపు జంట భూకంపాల అనంతరం వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. బాధితులను ఆదుకునేందుకు సహాయక చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. వెనెజువెలా ప్రతిపక్ష నాయకురాలు మరియా కొరినా మచాడో కూడా ప్రజలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# ఎర్రచందనం దుంగల పట్టివేత

**టాస్క్‌ఫోర్స్‌ను అభినందించిన పవన్**

**అసలు సూత్రధారులను పట్టుకోవాలని ఆదేశం**

**అటవీ సంపద పరిరక్షణలో రాజీలేదని వెల్లడి**




**అమరావతి,మన జనప్రగతి జూన్ 25:** ఎర్రచందనం అక్రమ రవాణాను అడ్డుకోవడంలో కృషి చేసిన టాస్క్‌ఫోర్స్ అధికారులను ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభినందించారు. ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక దళం చేపట్టిన ప్రత్యేక ఆపరేషన్‌లో రూ.2 కోట్ల విలువైన 109 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ ఆపరేషన్‌లో రెడ్ శాండర్స్ స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న నల్లాని నందకుమార్‌తో పాటు మరో ఇద్దరిని అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అయితే కేసులో పట్టుబడిన వారితోనే దర్యాప్తు ఆగిపోకూడదని, ఈ అక్రమ రవాణా వెనుక ఉన్న అసలు సూత్రధారులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. లటవీ సంపద పరిరక్షణ విషయంలో ప్రభుత్వం రాజీపడేది లేదని స్పష్టం చేసిన ఆయన, ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక చర్యలను మరింత పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. స్మగ్లింగ్ ముఠాల కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచి, వాటి మూలాలను పూర్తిగా నిర్మూలించే దిశగా చర్యలు చేపట్టాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎర్రచందనం స్మగ్లింగ్ దాదాపు 70 శాతం వరకు తగ్గినట్లు పవన్ పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎర్రచందనం అక్రమ రవాణాలో గణనీయమైన తగ్గుదల నమోదైందని డిప్యూటీ సీఎం తెలిపారు. అలాగే ఎర్రచందనం అక్రమ రవాణా కేసుల్లో 90 శాతం మందికి పైగా శిక్షలు పడుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర సంపదగా భావించే ఎర్రచందనం సరిహద్దులు దాటకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని పవన్ కళ్యాణ్ చెప్పారు. అంతర్రాష్ట్ర సమన్వయంతో స్మగ్లింగ్ నెట్‌వర్క్‌లపై ఉక్కుపాదం మోపుతున్నామని, అటవీ సంపద పరిరక్షణ విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా ఎర్రచందనం అక్రమ రవాణాపై మరింత కఠిన చర్యలు కొనసాగుతాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు..

# రాష్ట్రపతితో హోంమంత్రి అమిత్ షా భేటీ

(మొదటి పేజీ తరువాయి)

పునర్ వ్యవస్థీకరణ ఖాయమన్న టాక్ ఢిల్లీ వర్గాల్లో వినిపిస్తోంది. జార్జ్ కురియన్, రవ్‌నీత్ సింగ్ బిట్టుల రాజ్యసభ పదవీకాలం ముగియడంతో కేంద్ర కేబినెట్‌లో ఖాళీలు ఏర్పడ్డాయి. మరోవైపు, కేంద్ర మంత్రులుగా ఉన్న కొందరు సీనియర్ నేతలకు రాష్ట్రాల పార్టీ అధ్యక్ష బాధ్యతలను బీజేపీ అప్పగించింది. ఈ నేపథ్యంలో వీరు త్వరలోనే మంత్రి పదవులకు రాజీనామా చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇక రాబోయే పంజాబ్, ఉత్తరప్రదేశ్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని, సామాజిక సమీకరణల ఆధారంగా కొత్త వారికి కేబినెట్‌లో చోటుదక్కే అవకాశం ఉంది. శివసేన (షిండే వర్గం), జేడీయూ వంటి కూటమి పక్షాల నుంచి అదనపు మంత్రి పదవుల కోసం కేంద్రంపై ఒత్తిడి పెరుగుతోందని సమాచారం. ఈ నేపథ్యంలో పార్లమెంట్ వర్షాకాల సమావేశాల లోపే కేబినెట్ విస్తరణ పక్రియను పూర్తి చేసేలా మోదీ–షా ద్వయం కసరత్తు చేస్తునట్టు సమాచారం. జులై 20 వ తేదీ తరువాత పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరిగే అవకాశం ఉంది.

# ఎట్టకేలకు వై. శ్రీలక్ష్మికి బాధ్యతలు

**• సాధారణ పరిపాలన శాఖలో**

**స్పెషల్ చీఫ్ సెక్రటరీగా నియామకం**

**అమరావతి,మన జనప్రగతి జూన్ 25:** ఐఏఎస్ అధికారుల బదిలీల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. సీనియర్ ఐఏఎస్ అధికారి వై. శ్రీలక్ష్మికి ఎట్టకేలకు ప్రభుత్వం కీలక పోస్టింగ్ ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ సాధారణ పరిపాలన శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా ఆమెను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ అధికారిక జీవోను విడుదల చేశారు. ప్రస్తుతం ఈ బాధ్యతలను అదనపు ఇన్‌చార్జిగా నిర్వహిస్తున్న శంషేర్ సింగ్ రావత్ నుంచి వై. శ్రీలక్ష్మికి అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో సాధారణ పరిపాలన శాఖలో కీలక పరిపాలనా బాధ్యతలు ఇకపై ఆమె పర్యవేక్షణలో కొనసాగనున్నాయి. వై. శ్రీలక్ష్మి సుదీర్ఘ అనుభవం కలిగిన సీనియర్ ఐఏఎస్ అధికారిణిగా గుర్తింపు పొందారు. ఆమెకు కీలక శాఖల్లో పనిచేసిన అనుభవం ఉంది. తాజాగా ప్రభుత్వం ఆమెకు జనరల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బాధ్యతలను అప్పగించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని జీవోలో పేర్కొంది.

# ప్రాజెక్టులు ఆధునిక దేవాలయాలు

(మొదటి పేజీ తరువాయి)

అభివర్ణించారు. వాటిని పరిరక్షించుకోవాల్సిన అవసరముందని అన్నారు. ప్రాజెక్టులు బాగుంటేనే భవిష్యత్తు తరాలకు భరోసా ఉంటుందని చెప్పారు. తుంగభద్ర.. మూడు రాష్ట్రాల్లో లక్షలాది మందికి జీవనోపాధి కల్పిస్తోంది. ఆరు నెలల్లో 33 గేట్లు అమర్చిన అందరినీ అభినందిస్తున్నా. కేంద్ర జలవనరులశాఖ మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో ముగ్గురు సీఎంలు కలవడం ఓ చరిత్ర. కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలకు తుంగభద్ర తాగు, సాగు నీరు ఇచ్చింది. ఈ నది లేకపోతే చాలా సమస్యలు వచ్చేవి. జలవనరుల సంరక్షణ, సమర్థ నీటి నిర్వహణ మనందరి బాధ్యత. ప్రధాని మోదీ నేతృత్వంలో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోంది. దేశంలో నదుల అనుసంధానం చేయాల్సిన బాధ్యత ఉంది. గంగ, కావేరి నదులను అనుసంధానం చేస్తే భారత్ అన్‌స్టాపబుల్‌గా దూసుకెళ్తుంది. సీఆర్ పాటిల్‌కు నదులు అనుసంధానం చేసిన అనుభవం ఉంది. జాతీయ ప్రాజెక్టుగా గోదావరి –కావేరిని కేంద్రం అనుసంధానం చేయాలని చంద్రబాబు అన్నారు. ఇకపోతే కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ సమక్షంలో చరిత్రాత్మక తీర్మానం చేశామని కర్ణాటక సీఎం డీకే శివకుమార్ వ్యాఖ్యానించారు. మూడు రాష్ట్రాల రైతుల కోసం తీసుకున్న నిర్ణయం ఓ చరిత్ర అని తెలిపారు. చంద్రబాబు, రేవంత్‌రెడ్డి, తాను చరిత్ర సృష్టిస్తామని చెప్పారు. అందరం కలిసి సమన్వయంతో పనిచేస్తామని అన్నారు. మూడు రాష్ట్రాల అభివృద్ధికి కృషి చేస్తామని సీఎం డీకే శివకుమార్ పేర్కొన్నారు.

# సర్ ప్రక్రియపై రాజకీయాలు తగవు

(మొదటి పేజీ తరువాయి)

దీనిని ఏ ఒక్కరూ రాజకీయ కోణంలో చూడకూడదన్నారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 'సర్ అనేది కేంద్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనల ప్రకారం దేశవ్యాప్తంగా జరిగే ఒక నిరంతర పక్రియ అని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం, అదే సమయంలో నకిలీ లేదా అక్రమ ఓట్లను తొలగించి ఓటర్ల జాబితాను పారదర్శకంగా మార్చడమే దీని ప్రధాన ఉద్దేశమని వివరించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ పర్యవేక్షణలో, క్షేత్రస్థాయిలో బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికీ తిరిగి ఈ సవరణలు చేపడుతున్నారని ఆయన తెలిపారు. ఓటర్ల జాబితా సవరణ అనేది ప్రజాస్వామ్యంలో చట్టబద్ధమైన పక్రియ అని, దీనిపై కొన్ని రాజకీయ పక్షాలు స్వార్థ ప్రయోజనాల కోసం దుష్ప్రచారం చేయడం సరైన పద్ధతి కాదని కిషన్‌రెడ్డి హితవు పలికారు. కొన్ని రాజకీయ పార్టీలు ఈ పక్రియపై కావాలనే అపోహలు సృష్టిస్తూ, ప్రజలను, అధికారులను గందరగోళానికి గురిచేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. గతంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇటువంటి సవరణలు జరిగాయని గుర్తుచేసిన కేంద్రమంత్రి, ఇప్పుడు దీనికి రాజకీయ రంగు పులమడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులూ లేని పారదర్శకత కోసం ప్రజలు కూడా ఈ 'ఽూఎఖీ' పక్రియలో భాగస్వాములు కావాలని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు.

# డ్వాక్రా మహిళలకు చంద్రబాబు మోసం : వైఎస్ జగన్ ధ్వజం

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. డ్వాక్రా మహిళలకు రుణాలు అందింతే వారికి ఆర్థిక స్వావలంభన చేకూరడంతో పాటు ఉత్పాదక రంగాల్లో పెట్టుబడులకు అవకాశముంటుందని గురువారం ట్విట్టర్‌లో వెల్లడించారు.ఎన్నికల్లో కూటమి మేనిఫెస్టోలో స్వయం సహాయక గ్రూపు రుణాలపై వడ్డీ రాయితీ పరిమితిని రూ.3 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతామని హామీ ఇచ్చి చేతులెత్తే సిందని ఆరోపించారు. టీడీపీ ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి సంవత్సరం రూ. 3వేల కోట్లు అవుతే రెండు సంవత్సరాలకు రూ.6 వేల కోట్లు ప్రయోజనం మహిళలకు అందకుండా పోయిందని విమర్శించారు. వైసీపీ హయాంలో డ్వాక్రా మహిళలకు వడ్డీ రాయితీ కింద రూ.4,969 కోట్లు చెల్లించామని, ఆసరా, చేయూత వంటి పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందించామని వెల్లడించారు. పెంచిన రుణ పరిమితిపై వడ్డీ రాయితీ మాట అటుంచితే, కనీసం ప్రస్తుతం ఉన్న వడ్డీ రాయితీ పథకానికి కూడా ఎటువంటి మద్దతు లేకుండా చేసి నిష్ప్రయోజనం చేశారని మండిపడ్డారు.

# స్థానిక ఎన్నికల్లో విజయం సాధించాలి

(మొదటి పేజీ తరువాయి)

తుంగభద్ర ప్రాజెక్టు కొత్త గేట్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన అనంతరం సీఎం మాధవరం చేరుకున్నారు. పార్టీ నేతలు, కార్యకర్తలతో ఆయన మాట్లాడుతూ పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు, మంత్రాలయం తెదేపా ఇన్‌ఛార్జ్ రాఘవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మన ప్రభుత్వం చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించాలి. తెదేపా నాయకులు నిరంతరం ప్రజల్లో ఉండాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచిన వారిని అక్కున చేర్చుకుంటా. ఓడిపోయిన వారిని పక్కన పెట్టేస్తా. కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి. మంత్రాలయం వైకాపా ఎమ్మెల్యే చిచ్చు పెడుతున్నారు.. ఆయనకు బుద్ధి చెబుతాం. 2029 ఎన్నికల్లో మళ్లీ అధికారంలోకి రావడం ఖాయం. అధికారం ఉంది కదా అని నేతలు ప్రజలకు అందుబాటులో లేకపోతే వారికి దూరమవుతారు. మంత్రాలయం తెదేపాలో అసమ్మతి, విభేదాలు లేకుండా అందరూ ఒక్కతాటిపైకి వచ్చి గెలుపుకోసం పని చేయాలని చంద్రబాబు సూచించారు.

# స్థానిక ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్‌లకు కృషి

(మొదటి పేజీ తరువాయి)

చేయబోతున్నామని, ఈ పథకం ద్వారా ఆధునిక పరికరాలు అందజేసి, బీసీలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దనున్నామని తెలిపారు. దేశంలోనే తొలిసారిగా బీసీల ఆత్మగౌరవాన్ని నిలిపేలా బీసీ చట్టాన్ని రూపొందిస్తున్నామన్నారు. చంద్రబాబు హయాంలోనే కాపులకు మేలు జరిగిందని సవిత తెలిపారు. 2014–19 మధ్య 13 జిల్లాస్థాయి కాపు భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేశారన్నారు. తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్.. వాటిలో 9 భవనాలను, 487 మినీ కాపు భవనాలు రద్దు చేశారన్నారు. సీఎం చంద్రబాబు కాపులకు 5 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఇచ్చారని, జగన్ ఆ రిజర్వేషన్లను కూడా రద్దు చేశారని మంత్రి తెలిపారు.

# ఎపిలో క్రియేటివ్ ఎకానమీ విప్లవం

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. జూలై నెలలో మెగా ఫిల్మ్ వర్క్‌షాప్ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని మంత్రి చెప్పారు. గురువారం సచివాలయంలో మంత్రిని జాడెక్స్ ఇన్నోవిజన్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు కలిసి పలు అంశాలపై చర్చించారు. సినీ పరిశ్రమకు సంబంధించిన 24 క్రాఫ్ట్‌పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఏఐ ఆధారిత ఫిల్మ్ మేకింగ్ నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. 24 క్రాఫ్ట్ శిక్షణకు సంబంధించి జాడెక్స్ సంస్థ రూపొందించిన యాక్షన్ ప్లాన్‌పై సమావేశంలో సమగ్రంగా చర్చించినట్లు మంత్రి తెలిపారు. యువతకు ప్రపంచ స్థాయి ఫిల్మ్ మేకింగ్‌పై అవగాహన కల్పిస్తామన్నారు. సినీ, మీడియా రంగాల్లో కొత్త ఉపాధి అవకాశాలు సృష్టించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలో క్రియేటివ్ ఎకానమీ బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణను రూపొందించనున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.

## హంద్రీనీవా కాలువపై బ్రిడ్జి నిర్మించాలని అధికారులకు ఎంపీటీసీ పెద్ద ఈరన్న డిమాండ్

- దూదేకొండ రైతుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు
- సమస్య పరిష్కారం కాకపోతే ఉద్యమానికి హెచ్చరిక



**పత్తికొండ మన జనప్రగతి జూన్ 25:** పత్తికొండ మండల పరిధిలోని దూదేకొండ గ్రామ సమీపంలో హంద్రీనీవా ప్రధాన కాలువ 112వ బ్లాక్ వద్ద రైతుల సౌకర్యార్థం తక్షణమే బ్రిడ్జి నిర్మించాలని దూదేకొండ ఎంపీటీసీ సభ్యుడు పెద్ద ఈరన్న హంద్రీనీవా అధికారులను డిమాండ్ చేశారు. గురువారం కాలువ మరమ్మత్తు పనులను పరిశీలించేందుకు వచ్చిన హంద్రీనీవా సూపరింటెండింగ్ ఇంజనీర్ రాజన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు లక్ష్మణ్ నాయక్, కేశవరెడ్డి తదితర అధికారులకు ఆయన రైతుల సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా పెద్ద ఈరన్న మాట్లాడుతూ, హంద్రీనీవా ప్రధాన కాలువ నిర్మాణం జరిగినప్పటి నుంచి దూదేకొండ గ్రామ రైతులు సుమారు 300 ఎకరాల్లో సాగు చేస్తున్న భూములకు రాకపోకలు సాగించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పంటలను బయటకు తరలించే సమయంలో ఎడ్లబండ్లు కాలువలో పడిన ఘటనలు కూడా చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. అనేకసార్లు సంబంధిత అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందజేసినా ఇప్పటివరకు బ్రిడ్జి నిర్మాణంపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వెంటనే బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, రైతులు వడ్డే రంగస్వామి, వడ్డే రామదాసు, వడ్డే సంజన, తలారి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత న్యాయ సేవలు సద్వినియోగం చేసుకోవాలి




**ఆదోని మన జనప్రగతి జూన్ 25:** వివిధ కేసుల్లో శిక్షలు అనుభవిస్తున్న ముద్దాయిలు న్యాయవాదులు ఏర్పాటు చేసుకునే స్తోమత లేకుంటే ఉచిత న్యాయవాదులు ఏర్పాటు చేసుకొని న్యాయ సేవలు పొందవచ్చు అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీల వెంకట శేషాద్రి అన్నారు. గురువారం కర్నూలు జిల్లా ఆదోని సబ్ జైలులో ఆయన తనిఖీ నిర్వహించారు. అక్కడ ఏర్పాటుచేసిన న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమంలో ముద్దాయిలకు చట్టాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహనలు కలిగి ఉండాలని సూచించారు. ముద్దాయిలకు అందుతున్న సేవలు, ఆహారం తదితర విషయాలపై వారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సెకండ్ ఏడిఎం జడ్జి ఏవీఎస్ శ్రీవల్లి, డిఫెన్స్ కౌన్సిల్ శివరామకృష్ణ, జైలు సూపర్డెంట్ నజీర్ అహ్మద్ ఇతర న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సప్లై హమాలీలకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి:సీఐటీయూ



**పత్తికొండ మన జనప్రగతి జూన్ 25:**–సివిల్ సప్లై గోదాముల్లో పనిచేస్తున్న హమాలీలకు పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించి, కొత్త కూలీ రేట్లను అమలు చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి ఎం. రవిచంద్ర డిమాండ్ చేశారు. గురువారం పత్తికొండ మార్కెట్ యార్డ్‌లోని ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద సివిల్ సప్లై అధికారికి హమాలీల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎంఎల్ఎస్ పాయింట్లలో పనిచేస్తున్న సుమారు 6 వేల మంది హమాలీల వేతన ఒప్పందం 2025 డిసెంబర్ 31తో ముగిసిందని, 2026 జనవరి 1 నుంచి కొత్త వేతనాలు అమలు చేయాల్సి ఉన్నప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వం చర్యలు తీసుకోలేదన్నారు. హమాలీ బిల్లులు ప్రతి నెల 5వ తేదీలోపు చెల్లించాలని గతంలో ఆదేశాలు జారీ చేసినప్పటికీ అమలు కావడం లేదని, దీంతో కార్మిక కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో హమాలీల జీవనం భారంగా మారిందని, కొత్తగా చేరిన కార్మికులకు సీపీఎఫ్ నంబర్లు కేటాయించడం లేదని తెలిపారు. రేషన్ షాపుల మార్పిడి విధానం వల్ల అనేక ప్రాంతాల్లో పనులు తగ్గి ఆదాయాలు పడిపోయాయని ఆరోపించారు. హమాలీలందరికీ ఈఎస్ఐ పథకం అమలు చేయాలని, ప్రమాదాలు లేదా మరణాలు సంభవించినప్పుడు తగిన వైద్య సహాయం, ఎక్స్‌గ్రేషియా అందించాలని కోరారు. హమాలీల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఈ నెల 29న రాష్ట్రవ్యాప్తంగా ఒక రోజు సమ్మె నిర్వహించనున్నట్లు రవిచంద్ర ప్రకటించారు. కార్యక్రమంలో హమాలీ కార్మిక సంఘం నాయకులు చిన్న హుస్సేన్, చంద్ర, లచ్చి, ఆచారి, సోము, పరమేష్, పెద్ద హుస్సేన్, రామాంజి, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు

## బండపల్లెలో పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి




**రామాపురం మన జనప్రగతి జూన్ 25:**–రామాపురం మండలం బండపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకటరెడ్డిగారిపల్లెలో మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి గురువారం పలు కుటుంబాలను పరామర్శించారు. ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందిన తన మాజీ డ్రైవర్ లక్ష్మయ్య సోదరుడు చిన్న లక్ష్మయ్య భార్య చిట్టెమ్మ కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ,కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ క్లిష్ట సమయంలో తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం చేయి విరిగి చికిత్స పొందుతూ విశ్రాంతి తీసుకుంటున్న సుధాకర్ భార్య ఓబులమ్మను, కాలు విరిగి చికిత్స పొందుతున్న మునలయ్యను వారి నివాసాల్లో కలిసి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ వారికి అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రవిశంకర్ రెడ్డి, నాయకులు రాజశేఖర్ రెడ్డి, రెడ్డెయ్య రెడ్డి, రెడ్డిబాబు రెడ్డి, భరత్ కుమార్ రెడ్డి, పెద్ద లక్ష్మయ్య, చిన్న లక్ష్మయ్య, గంగయ్య, బసయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యాన సాగును మరింత విస్తరించాలి

### జలధార-జలహారతి పనులు సీజన్‌లోపు పూర్తి చేయాలి

### కర్నూలు జిల్లా సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు





**కర్నూలు బ్యూరో మన జనప్రగతి జూన్ 25:** ప్రజల్లో ప్రభుత్వ పాలనపై మరింత నమ్మకం పెంపొందించేలా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. జొన్నగిరి గోల్డ్ మైన్స్ ప్రాజెక్టు ప్రారంభోత్సవం అనంతరం బుధవారం రాత్రి అక్కడి కార్యాలయంలో కర్నూలు జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పలు కీలక సూచనలు చేశారు. **క్షేత్రస్థాయిలో తనిఖీలు పెంచాలి** జిల్లా అధికారులు సమిష్టిగా పనిచేసి మెరుగైన ఫలితాలు సాధించాలని సీఎం సూచించారు. క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, పనితీరు సరిగా లేకపోతే ప్రజల ముందే నివేదికలు ఉంచుతామని హెచ్చరించారు. **ఉల్లి సాగుకు మెరుగైన వంగడాలు** జిల్లాలో ఉద్యాన పంటల సాగును గణనీయంగా పెంచాలని సీఎం ఆదేశించారు. ముఖ్యంగా పత్తికొండ నియోజకవర్గంలో ఉద్యాన సాగు తక్కువగా ఉన్నందున డ్రిప్ ఇరిగేషన్‌తో పాటు శాశ్వత ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించాలని సూచించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మెరుగైన వంగడాలతో ఉల్లి సాగు చేపట్టేలా రైతులను చైతన్యవంతం చేయాలని పేర్కొన్నారు. శాస్త్రీయ వ్యవసాయ పద్ధతుల ద్వారా రైతుల ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. **భూగర్భ జలాల పెంపుపై ప్రత్యేక దృష్టి** ఇరిగేషన్ ప్రాజెక్టుల మరమ్మతులకు రూ.100 కోట్లు అవసరమని మంత్రి నిమ్మల రామానాయుడు వివరించగా, ఆ పనులను వెంటనే ప్రారంభించి ఆరు నెలల్లోపు పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. జలధార–జలహారతి పథకంలో భాగంగా 246 చెరువులకు సంబంధించిన పనులను ఈ సీజన్‌లోనే పూర్తి చేయాలని సూచించారు. భూగర్భ జలాల స్థాయిని మూడు మీటర్ల వరకు పెంచే లక్ష్యంతో చెక్‌డ్యామ్‌ల మరమ్మతులు, కాంటూర్ ట్రెంచ్‌లు తదితర నీటి సంరక్షణ పనులు చేపట్టాలని చెప్పారు. కోసిగి మండలంలో భూగర్భ జలాలు వేగంగా తగ్గుతున్న నేపథ్యంలో ప్రత్యేక అధ్యయనం చేసి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. **రోడ్లు,తాగునీరు,రెవెన్యూ సేవలపై దృష్టి** గుంతలు లేని రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని, ప్రజలకు తాగునీరు నిరంతరంగా అందేలా చూడాలని సీఎం ఆదేశించారు. ఆర్ఓఆర్, ఎఫ్‌లైన్ పిటిషన్లను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. రీ–సర్వేలో సంతృప్తి శాతం పెరగడంపై జిల్లా అధికారులను అభినందించారు. శాంతి భద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండకూడదన్నారు. **విత్తన యాప్‌పై రైతులకు అవగాహన కల్పించాలి** యూరియా సరఫరా, విత్తనాల పంపిణీపై మంచి స్పందన ఉందని సీఎం పేర్కొన్నారు. విత్తన యాప్‌పై రైతులకు విస్తృత అవగాహన కల్పించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే బీసీ, ఎస్సీ వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించి విద్యా ప్రమాణాలు పెంచాలని సూచించారు. సమీక్ష సమావేశంలో ఎంపీ నాగరాజు, జిల్లా ఇన్‌చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు, మంత్రి కొల్లు రవీంద్ర, మంత్రి టీజీ భరత్, జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, జిల్లా ఎమ్మెల్యేలు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కడప ఉక్కు కర్మాగారానికి శంకుస్థాపనలు ఎన్ని సార్లు చేస్తారు: మాజీ ఎంపీ డాక్టర్ తులసి రెడ్డి



**వేంపల్లె మన జనప్రగతి జూన్ 25:–** కడప జిల్లా లో ఉక్కు కర్మాగారం నిర్మాణానికి శంకుస్థాపనలు ఎన్నిసార్లు చేస్తారని, చెయ్యాలి చెల్లి పెళ్లి మళ్లీ మళ్లీ అన్నట్లు ఉందని, కడప జిల్లాలో ఉక్కు కర్మాగారం నిర్మాణం విషయమని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డా.నర్రెడ్డి తులసి రెడ్డి ఆవేదన వెలిబుచ్చారు. వేంపల్లి లో ఉన్న ఆయనను గురువారం ప్రొద్దుటూరు కాంగ్రెస్ నాయకులు కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. కడప జిల్లా రాయలసీమ నిరుద్యోగుల కలలు కలలుగానే మిగిలిపోయాయని తెలిపారు .కడప జిల్లాలో ఉక్కు కర్మాగారం ఏర్పడితే చాలా మేరకు నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుందని యువత భావించా రన్నారు .కానీ అది కలగానే మిగిలిపోయిందని, ఇప్పటికీ సదరు కర్మాగారానికి నాలుగు సార్లు శంకుస్థాపన చేయడం జరిగింద న్నారు . మొదటిసారి 2007 డిసెంబర్లో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జమ్మలమడుగు నియోజకవర్గ అంబాపురం వద్ద బ్రాహ్మణి స్టీల్స్ పేరుతో శంకుస్థాపన చేశారని, కోర్టులో కేసుల కారణంగా అది ముందుకు సాగలేదన్నారు 2018 డిసెంబర్ 27న ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు మైలవరం మండలం కంబాలదిన్నె గ్రామం వద్ద రాయలసీమ స్టీల్ ప్లాంట్ పేరుతో రెండవసారి శంకుస్థాపన చేయగా అది ముందుకు సాగలేదు అన్నారు. 2019 డిసెంబర్ 23న ఆనాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జమ్మలమడుగు మండలం సున్నపురాళ్లపల్లె వద్ద ఏపీ హైగ్రేడ్ స్టీల్ కార్పొరేషన్ పేరుతో మూడోసారి శంకుస్థాపన, 2023 ఫిబ్రవరి 15వ తేదీన అదే చోట ఆనాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జేఎస్డబ్ల్యు గ్రూప్ పేరుతో నాలుగో సారి శంకుస్థాపన చేశారని అయినా లాభం లేకుండా పోయిందన్నారు. 2026 జూలై మూడవ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు మళ్ళీ అదే స్థలము సున్నపురాళ్లపల్లె వద్ద జేఎస్డబ్ల్యు పేరుతో ఐదవ సారి శంకుస్థాపన చేయబోతున్నారని దీన్ని బట్టి చూస్తే చేయాలి చెల్లి పెళ్లి మళ్లీ మళ్లీ అన్నట్లు ఉందని తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. కనీసం ఈసారైనా అడ్డంకులు లేకుండా పూర్తి అవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టంలో 13వ షెడ్యూల్డ్ ప్రకారము కేంద్ర ప్రభుత్వము స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో కడప జిల్లాలో సమీకృత ఉక్కు కర్మాగారాన్ని విభజన జరిగిన 6 నెలల లోపల నిర్మాణాలు మొదలుపెట్టాలని స్పష్టంగా పేర్కొనడం జరిగిందన్నారు . 12 సంవత్సరాలైనా ఆ కోణంలో ఇంతవరకు కేంద్ర ప్రభుత్వము ఆలోచించలేదు. ముఖ్యమంత్రులుగా పాలించిన చంద్రబాబు, జగన్మోహన్ రెడ్డి కూడా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేలేదు. ప్రైవేట్ రంగంలో ఉక్కు కర్మాగారం నిర్మాణానికి కృషి చేస్తూనే కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన స్టీల్ అథారిటీఆఫ్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ రంగంలో ఉక్కు కర్మాగారాన్ని నిర్మించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలనుతులసిరెడ్డి డిమాండ్ చేశారు.

# సమస్యలపై పోరాటానికి సిద్ధం: కల్వకుంట్ల కవిత




### ఘనంగా అంబర్‌పేటలో టిఆర్ఎస్ పార్టీ జెండా పండుగ

### యువత రాజకీయాల్లోకి రావాలి

### కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

### పేద బడుగు బలహీన వర్గాలకు అండగా మేమున్నాం




**హైదరాబాద్ మన జనప్రగతి జూన్ 25:** అంబర్ పేట నియోజకవర్గంలో మహంకాళి దేవాలయం ఎదురుగా టిఆర్ఎస్ పార్టీ జెండా పండుగకు తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత చేతుల మీదుగా జెండా ఎగురవేయడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రవీణ్ ముదిరాజ్ ఇంచార్జ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం పెద్ద ఎత్తులో నిర్వహించారు. అంబర్ పేట నియోజకవర్గం నాయకులు అభిలాష్ గౌడ్ మరియు హైమద్ అలీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ రానున్న రానున్న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎలక్షన్లో టిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని, బడుగు బలహీన వర్గాలకు అండగా మేమున్నామని, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ప్రజా సమస్యలపై పోరాటానికి మేము ఎప్పుడు సిద్ధంగా ఉన్నామని, యువత రాజకీయాల్లోకి రావాలని, ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామని ముఖ్యంగా ఉచిత విద్య ఉచిత వైద్యం సామాజిక తెలంగాణ రైతుల సమస్యలపై పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ బహుదూర్ పుర ఇంచార్జ్ సోను భాయ్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కంటెస్టెడ్ ఎమ్మెల్యే నందాల అనిల్ కుమార్, రాజు, నిఖిల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మన జనప్రగతి
తెలుగు దినపత్రిక
నిజం మా ధర్మం | వార్త మా వంతు | అభివృద్ధి మా లక్ష్యం
26 - 06 - 2026

## 41వ డివిజన్ ఇంచార్జ్ జొన్నాడ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు



**కాకినాడ మన జనప్రగతి జూన్ 25:**–కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) పుట్టినరోజు సందర్భంగా 41 వ వార్డు లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు వనమాడి అభిమానుల మధ్యలో వార్డ్ ఇంచార్జ్ జొన్నాడ వెంకటరమణ శాసనసభ్యులు పుట్టినరోజు వేడుకలు కేక్ కట్ చేసి అందరికీ స్వీట్లు పంచి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జొన్నాడ వెంకటరమణ మాట్లాడుతూ శాసనసభ్యులు కొండబాబు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించినందుకు తమకు చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైలపల్లి విద్యాసాగర్,వి శ్రీను,కోక సత్తిబాబు,ఎస్ సుబ్రహ్మణ్యం, కె.వెంకటేశ్వరరావు,మెంటారావు,పళ్ళ శ్రీనివాస్,డి పద్మావతి,ఎం.మధుసుదన్ రావు ,బాబ్జి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో ఎమ్మెల్యే కొండబాబు జన్మదిన వేడుకలు



**కాకినాడ మన జనప్రగతి జూన్ 25:**–కాకినాడ నగరంలోని ప్రతాప్‌నగర్‌లో ఉన్న జనావళి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలోని వృద్ధాశ్రమంలో కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు డాక్టర్ కొండమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో గురువారం ఈ కార్యక్రమం జరిగింది.వృద్ధాశ్రమంలోని వృద్ధుల సమక్షంలో ఎమ్మెల్యే జన్మదిన కేక్‌ను డాక్టర్ కొండమూరి కట్ చేసి వారికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర అభివృద్ధికి ఎమ్మెల్యే కొండబాబు విశేష కృషి చేస్తున్నారని,ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని వృద్ధులకు ప్రత్యేక మధ్యాహ్న భోజన వసతి కల్పించినట్లు తెలిపారు.అనంతరం వృద్ధులతో కలిసి జన్మదిన వేడుకలను నిర్వహించి, వారికి కేక్ పంచిపెట్టారు. అలాగే వృద్ధాశ్రమ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని డాక్టర్ కొండమూరి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జొన్నాడ వెంకటరమణ, ఎం. విద్యాసాగర్, పల్లా శ్రీనివాస్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు పరిరక్షణకు వెరిఫికేషన్‌ను సద్వినియోగం చేసుకోండి

**- మండల తెలుగు యువత అధ్యక్షుడు పుత్తా సుధీర్**



**సిద్ధవటం మన జనప్రగతి జూన్ 25:**–ఓటర్ల వెరిఫికేషన్ కార్యక్రమంలో ప్రజలంతా చురుకుగా పాల్గొని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని టీడీపీ తెలుగు యువత మండల అధ్యక్షుడు పుత్తా సుధీర్ రాయల్ పిలుపునిచ్చారు. గురువారం సిద్ధవటం మండలం భాకరాపేటలో ఆయన మాట్లాడుతూ, ప్రతి కుటుంబ సభ్యుడు తమ పేరు ఓటర్ల జాబితాలో ఉందో లేదో పరిశీలించుకుని, వివరాల్లో తప్పులు ఉంటే వెంటనే సరిచేసుకోవాలని సూచించారు. జూలై 14 వరకు కొనసాగనున్న ఈ ప్రక్రియను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దొంగ ఓట్లు, ఒకే వ్యక్తి పేరుతో పలు ప్రాంతాల్లో నమోదైన ఓట్లను గుర్తించి తొలగించేందుకు అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. మరణించిన వారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారి వివరాలను ఆధారాలతో తొలగించాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటర్ల జాబితాలో పేరు నమోదు చేసుకోవడం ప్రజాస్వామ్య బలోపేతానికి అవసరమని తెలిపారు. యువత కొత్త ఓటర్లుగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని కోరారు.

## 19 తులాల బంగారు ఆభరణాలు చోరీ

● అనతి కాలంలోనే కేసును ఛేదించిన పోలీసులు ● ముగ్గురు నిందితులు అరెస్ట్





**రైల్వే కోడూరు మన జనప్రగతి జూన్ 25:**తిరుపతి జిల్లాలోని ఓబులవారిపల్లి మండలంలో సంచలనం సృష్టించిన భారీ చోరీ కేసును పోలీసులు ఛేదించారు.రెండు ఇళ్లలో జరిగిన బంగారు ఆభరణాల దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు నిందితులను అరెస్టు చేసి, భారీ మొత్తంలో బంగారు నగలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు వివరాలను డీఎస్పీ వై.శ్రీనివాసరావు విలేకరుల సమావేశంలో వెల్లడించారు.వివరాలలోకి వెళితే,ఓబులవారిపల్లి మండలం వై.కోట పంచాయతీ పరిధిలోని ఎద్దులవారిపల్లి గ్రామంలో అనంతమ్మ, ఆమె సోదరుడు ఎద్దుల ఈశ్వరయ్య నివాసంలో గతంలో చోరీ జరిగింది. ఇంట్లోని బీరువా పగులగొట్టి రెండు బంగారు చైన్లు, బంగారు ఆభరణాలు, మాటీలు, చెవి కమ్మలు, రెండు బంగారు ఉంగరాలు సహా సుమారు 10 తులాల బంగారాన్ని దుండగులు అపహరించారు. వీటి విలువ సుమారు రూ.11 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు.అదే గ్రామానికి చెందిన మౌనిక ఇంటిలోనూ దొంగలు చోరీకి పాల్పడ్డారు. బెడ్‌రూంలోని కబోర్డ్‌లో భద్రపరిచిన నల్లపూసల దండ, నాలుగు బంగారు గాజులు, లాంగ్ చెయిన్ సహా సుమారు 9 తులాల బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లారు. వీటి విలువ దాదాపు రూ.9 లక్షల 90 వేలుగా అంచనా వేశారు.ఈ రెండు కేసుల్లో మొత్తం 19 తులాల బంగారం, సుమారు రూ.20 లక్షల 90 వేల విలువైన ఆస్తి చోరీకి గురైంది.పోలీసులు సాంకేతిక ఆధారాలు, నిఘా సమాచారంతో దర్యాప్తు చేపట్టి ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి సుమారు 17 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన నగల విలువ సుమారు రూ.18 లక్షల 70 వేలుగా ఉంటుందని తెలిపారు.అరెస్టైన నిందితులుకొండేటి జ్యోతి ప్రకాష్, కుమ్మక శివ మనోజ్, నందలూరు కౌశిక్ కుమార్ రెడ్డిలుగా గుర్తించారు.ఈ కేసును రైల్వేకోడూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు, ఓబులవారిపల్లి ఎస్ఐ సుజన్ కుమార్ మరియు వారి సిబ్బంది ప్రత్యేక బృందంగా ఏర్పడి ఛేదించినట్లు డీఎస్పీ తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరుస్తామని వెల్లడించారు.భారీ విలువైన బంగారు నగలను తిరిగి స్వాధీనం చేసుకోవడంతో బాధితులు ఊపిరిపీల్చుకోగా, కేసును త్వరితగతిన ఛేదించిన పోలీసు బృందాన్ని అధికారులు అభినందించారు.

## ఇంటింటికి ఓటరు ఎన్యుమరేషన్ ఫారాలు అందేలా కృషి చేయాలి


**- బీఎల్‌ఏలకు చమర్తి జగన్ మోహన్ రాజు సూచన**



**సిద్ధవటం మన జనప్రగతి జూన్ 25:**–ఇంటింటికి ఓటరు ఎన్యుమరేషన్ ఫారాలు అందేలా బీఎల్ఏలు కృషి చేయాలని రాజంపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు సూచించారు. సిద్ధవటం టీడీపీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన బీఎల్ఏల విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూలై 15లోపు ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తి చేసి అధికారులకు అందించాలని తెలిపారు. గ్రామస్థాయిలో ప్రతి ఓటరును గుర్తించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, ఓటరు జాబితాలో అనర్హుల పేర్లు ఉంటే గుర్తించి తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో జరిగిన ఓటరు జాబితా తప్పిదాలను సరిచేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తోందని, తప్పుడు ప్రచారాలను ప్రజలకు వివరించి తిప్పికొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అబ్జర్వర్ చిట్టిబాబు, మండల అధ్యక్షుడు రాజశేఖర్, సింగిల్ విండో అధ్యక్షుడు దశరథ నాయుడు, నాయకులు, బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శీతల గంగమ్మ తల్లి ఆశీస్సులు రాష్ట్రానికి ఉండాలి

● 32వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న జనసేన పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ





**సిద్ధవటం మన జనప్రగతి జూన్ 25:**–మండలంలోని మాధవరం–1 గ్రామ పంచాయతీ పరిధిలోని పార్వతీపురం గ్రామంలో వెలసిన శ్రీ శీతల గంగమ్మ తల్లి అమ్మవారి 32వ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తెల్లవారుజామున అమ్మవారికి జలాభిషేకం, అగ్ని హోమం, చండీ హోమం తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి కృష్ణ హాజరయ్యారు.ఆలయ సంప్రదాయాల ప్రకారం ఆయనకు ఘన స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అతికారి కృష్ణ మాట్లాడుతూ శ్రీ శీతల గంగమ్మ తల్లి సత్యమైన తల్లిగా భక్తుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటుందని,అమ్మవారిని విశ్వసించిన ప్రతి ఒక్కరి ప్రయత్నాలకు ఆమె ఆశీస్సులు ఉంటాయని అన్నారు.అమ్మవారి అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.రాష్ట్రంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వానికి అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. సకాలంలో వర్షాలు కురిసి రైతులు పంటలతో సుభిక్షంగా ఉండాలని,రైతు కుటుంబాల్లో ఆనందం,ఆర్థిక అభివృద్ధి నెలకొనాలని అమ్మవారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ శ్రీలేఖ భర్త, జనసేన నాయకుడు దేరంగుల శ్రీకాంత్, టీడీపీ సీనియర్ నేత, పార్లమెంట్ మాజీ ఉపాధ్యక్షులు పుత్తా రామచంద్రయ్య,ఏఎంసీ డైరెక్టర్ మహబూబ్ బాషా,జనసేన నాయకులు ఏ.చిన్న వెంకటయ్య, విజయ్,పసుపులేటి గంగయ్య తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ నిర్వహించిన మాట మంతి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుకు స్పందన



**కాకినాడ మన జనప్రగతి జూన్ 25:**–గతవారం ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నిర్వహించిన మాటామంతి కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త జనసేన నాయకుడు దిశ మెంబర్ నందమూరి వినోద్, పవన్ దృష్టికి ఇచ్చిన ఫిర్యాదుకు కార్పొరేషన్ అధికారులు స్పందించి కాకినాడ మెయిన్ రోడ్ లో ఉన్న డ్రైన్లు పూడికతీతను ప్రారంభించి దోమలను నివారించి రాబోయే వర్షాకాలంలో ఎక్కడ కూడా నీరు నిలవకుండా ఉండేందుకు తగు చర్యలు తీసుకొని దోమలను క్రిమి కీటకాలను దరి చేరకుండా చూడటం డ్రైనేజీపై ఉన్న రాళ్లను తొలగించి డ్రైనేజీలను శుభ్రపరిచి నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవడం మెయిన్ రోడ్ లో ఉన్న వ్యాపారస్తులు చాలా ఆనందపడ్డారని వినోద్ తెలిపారు.అలాగే తాను జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు ఇచ్చిన ఫిర్యాదుకు వెంటనే స్పందించిన అధికారులకు చాలాకాలం నుండి ఇబ్బందులు పడుతున్న కాకినాడ వాసులకు పవన్ ఆదేశానుసారం వెంటనే స్పందించినందుకు పవన్ కు అధికారులకు కృతజ్ఞతలు తెలిపి రానున్న కాలంలో మరల ఎటువంటి అసౌకర్యం లేకుండా చూసి స్మార్ట్ సిటీని క్లీన్ సిటీగా చేయవలసిందిగా కోరారు.

## వికలాంగుల ఇళ్ల వద్దకే రేషన్ పంపిణీ చేయాలి: చమ్మర్తి జగన్మోహన్ రాజు



**సిద్ధవటం మన జనప్రగతి జూన్ 25:**–మండలంలోని రేషన్ డీలర్ల వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించి, వికలాంగులు, దివ్యాంగుల ఇళ్ల వద్దకే రేషన్ పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని రాజంపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ చమ్మర్తి జగన్మోహన్ రాజు కోరారు. గురువారం సిద్ధవటం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విజయ్‌ను కలిసి ఈ విషయంపై వినతిపత్రం అందించారు. కొంతమంది రేషన్ డీలర్లు సమయపాలన పాటించడం లేదని, దివ్యాంగులకు ఇంటి వద్ద రేషన్ అందించడం లేదని ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న డీలర్లపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను కోరారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నియమితులైన కొంతమంది డీలర్లపై వచ్చిన ఫిర్యాదులను కూడా పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి కాడే శ్రీనివాసులు నాయుడు, మాజీ ఎంపీపీ నరసింహారెడ్డి, టీడీపీ నేతలు రమణారెడ్డి, శేఖర్ రెడ్డి, పిచ్చిరెడ్డి, యువనేత తుర్ర ప్రతాప్ నాయుడు, మల్లు విజయ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పులివెందులలో వైఎస్ జగన్ పర్యటన సక్సెస్

● ప్రజా సమస్యలపై గళమెత్తాలని కేడర్‌కు పిలుపు

● పార్టీ శ్రేణుల్లో ఆత్మవిశ్వాసం నింపిన వైఎస్ జగన్





**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జూన్ 25:**–వైయస్సార్‌సీపీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన సొంత నియోజకవర్గమైన పులివెందులలో మూడు రోజుల పర్యటనను విజయవంతంగా ముగించుకుని బెంగళూరుకు బయలుదేరారు.పర్యటనలో భాగంగా గురువారం పులివెందులలోని స్థానిక క్యాంపు కార్యాలయంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి మరియు ఎంపీ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో,ప్రజల నుంచి వినతులు స్వీకరించి,పార్టీ నాయకులు,కార్యకర్తలతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ,వారిలో ఎనలేని ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపారు. స్థానిక పర్యటనల్లోనూ,పార్టీ సమావేశాల్లోనూ కార్యకర్తలకు భరోసా ఇస్తూ,పార్టీ భవిష్యత్తు కోసం కలిసి పనిచేయాలని పిలుపునిస్తు,ప్రజలకు మేలు చేసే సంకల్పంతో ముందుకు సాగాలని,ప్రజా సమస్యలపై గళమెత్తాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ప్రజా సంక్షేమ కార్యక్రమాలను,ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కడప జిల్లా వైసీపీ నాయకులు నియోజకవర్గ నాయకులు అభిమానులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులోకి వచ్చిన రాయల్ కంఫర్ట్ ఏసీ లగ్జరీ రూమ్స్




**కడప మన జనప్రగతి జూన్ 25:**–కడప నగరం నడిబొడ్డున శంకరాపురంలోని సబ్‌స్టేషన్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన రాయల్ కంఫర్ట్ ఏసీ లగ్జరీ రూమ్స్ ప్రారంభోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కాలవ వెంకటరమణ,కాలవ సురేష్ కుమార్ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి రూమ్స్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అత్యాధునిక సౌకర్యాలు,విశాలమైన గదులు,ఆహ్లాదకరమైన వాతావరణంతో ప్రజలకు నాణ్యమైన వసతి అందించాలనే లక్ష్యంతో రాయల్ కంఫర్ట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. కుటుంబ అవసరాలు,వ్యాపార ప్రయాణాలు,ఇతర కార్యక్రమాల కోసం వచ్చే వారికి ఇది అనుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రెండో డివిజన్ టీడీపీ నాయకుడు ఎద్దుల శంకర్,టీడీపీ నాయకులు గోవర్ధన్ రెడ్డి,హరిప్రసాద్,టింబర్ డిపో శ్రీనివాసులు,జనార్ధన్ రెడ్డి,కుటుంబ సభ్యులు,శ్రేయోభిలాషులు,బంధుమిత్రులు పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

మన జనప్రగతి
తెలుగు దినపత్రిక
నిజం మా ధర్మం | వార్త మా వంతు | అభివృద్ధి మా లక్ష్యం
26 - 06 - 2026

# మైనారిటీ గురుకుల పాఠశాలలో ఎమ్మెల్సీ ఆకస్మిక తనిఖీ..!

- మెనూ పాటించకపోవడంపై ఆగ్రహం.
- పాలు,గుడ్లు అందించకపోవడంపై అధికారులకు ఫోన్
- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశం






**వేంపల్లి మన జనప్రగతి జూన్ 25:**–వేంపల్లి మండల కేంద్రంలోని మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలను శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థినులకు అందుతున్న వసతులు, భోజన సదుపాయాలు, ఆహార నాణ్యతను స్వయంగా పరిశీలించారు.విద్యార్థినులతో నేరుగా మాట్లాడిన ఎమ్మెల్సీ,వారికి అందుతున్న సౌకర్యాలు,భోజన నాణ్యతపై వివరాలు తెలుసుకున్నారు.అనంతరం వంటగది, స్టోర్‌రూమ్‌ను తనిఖీ చేసిన ఆయన, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు పాలు, కోడిగుడ్లు పంపిణీ చేయకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే వంటలో వినియోగిస్తున్న కూరగాయల నాణ్యత సరిగా లేకపోవడాన్ని గమనించి సంబంధిత సిబ్బందిని మందలించారు.విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారం విషయంలో నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించిన ఎమ్మెల్సీ, వెంటనే ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి మెనూ అమలులో నిర్లక్ష్యం వహించిన బాధ్యులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.గురుకుల పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం, వైద్య సదుపాయాలు అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.ఈ తనిఖీలో మాజీ ఎంపీటీసీ జీవీ రమణ, టీడీపీ నాయకుడు కోనేటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలపై జగన్‌తో గుమ్మల సాయికుమార్ రెడ్డి భేటీ

- నీట్ కట్‌ఆఫ్,మెడికల్ సీట్ల అంశాలను ప్రస్తావించిన విద్యార్థి నాయకులు
- విద్యార్థుల పక్షాన పార్టీ అండగా ఉంటుందని జగన్ హామీ



**చెన్నూరు మన జనప్రగతి జూన్ 25:**–మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ను కమలాపురం నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షుడు గుమ్మల సాయికుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.పులివెందులలోని క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో కడప జిల్లా విద్యార్థి విభాగ నాయకులు కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్రంలోని విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను సాయికుమార్ రెడ్డి జగన్ దృష్టికి తీసుకెళ్లారు.ముఖ్యంగా నీట్ పరీక్షల కట్‌ఆఫ్ మార్కుల విషయంలో తెలంగాణతో పోల్చితే ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు.ఎక్కువ మార్కులు సాధించినప్పటికీ అనేక మంది విద్యార్థులకు మెడికల్ సీట్లు లభించకపోవడం వల్ల వారి భవిష్యత్తు ఆందోళనకరంగా మారుతోందని పేర్కొన్నారు.అదేవిధంగా విద్యా కానుక, ఉన్నత విద్యలో ఎదురవుతున్న సవాళ్లు, ప్రభుత్వ విద్యా విధానాలు, విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై కూడా విస్తృతంగా చర్చించారు.విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.విద్యార్థి నాయకుల అభిప్రాయాలను శ్రద్ధగా విన్న జగన్, విద్యార్థుల సమస్యలపై పార్టీ తరపున పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. విద్యార్థుల హక్కులు, సంక్షేమానికి సంబంధించిన అంశాలపై ఎప్పటికప్పుడు స్పందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కమలాపురం నియోజకవర్గ, కడప నగర ఉపాధ్యక్షుడు జబ్బార్, జిల్లా ప్రధాన కార్యదర్శులు రాయుడు, కార్తీక్, కడప నగర ప్రధాన కార్యదర్శులు విష్ణువర్ధన్ రెడ్డి, మహేష్ రెడ్డి, కాలేజీ కమిటీ నాయకుడు అదీప్, మైదుకూరు నియోజకవర్గ విద్యార్థి నాయకుడు ప్రశాంత్, కమలాపురం నాయకుడు యోగి తదితరులు పాల్గొన్నారు.

# పీర్ల ఉత్సవాల్లో పాల్గొన్న వైఎస్సార్సీపీ నేత కాశీభట్ల సాయినాథ్ శర్మ

- మత సామరస్యానికి ప్రతీకగా మొహరం వేడుకలు
- అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి అన్నప్రసాదం పంపిణీ



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి జూన్ 25:**కమలాపురం నియోజకవర్గంలోని పెద్దచెప్పలి గ్రామంలో మొహరం పర్వదినాన్ని పురస్కరించుకుని ఘనంగా నిర్వహించిన పీర్ల ఉత్సవాల్లో రాష్ట్ర వైఎస్సార్సీపీ నాయకులు, ఎస్ఈసీ సభ్యులు కాశీభట్ల సాయినాథ్ శర్మ పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి పీర్ల వద్దకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సాయినాథ్ శర్మ పీర్ల వద్ద ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం కలగాలని ప్రార్థించారు. అనంతరం గ్రామ ప్రజలకు, ముస్లిం సోదరులకు మొహరం పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.భక్తులు, గ్రామ ప్రజల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం స్వయంగా అన్నప్రసాదాన్ని పంపిణీ చేస్తూ భక్తులతో ఆప్యాయంగా ముచ్చటించారు.కార్యక్రమానికి హాజరైన ప్రజలు పెద్ద సంఖ్యలో అన్నదానంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సాయినాథ్ శర్మ మాట్లాడుతూ, "మతాలు, కులాలు వేరైనా మనందరిలో మానవత్వం ఒక్కటే. భారతదేశ గొప్ప సంస్కృతి భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతుంది.మొహరం వంటి పండుగలు పరస్పర గౌరవం, ప్రేమ, సోదరభావాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ప్రతి ఒక్కరూ మత సామరస్యాన్ని కాపాడుతూ శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పేందుకు కృషి చేయాలి" అని అన్నారు. పెద్దచెప్పలి గ్రామంలో ప్రతి ఏడాది నిర్వహించే పీర్ల ఉత్సవాలు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నాయని, అన్ని వర్గాల ప్రజలు కలిసి ఈ వేడుకలను విజయవంతం చేయడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్సార్సీపీ నాయకులు, గ్రామ పెద్దలు, ముస్లిం మత పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎస్ఐ హైస్కూల్ ప్రాంగణంలో అక్రమ నిర్మాణాలు నిలిపివేయాలి

- జిల్లా కలెక్టర్,మున్సిపల్ అధికారులు వెంటనే జోక్యం చేసుకోవాలని డిమాండ్
- డయాసిస్ ఆస్తుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని సీఎస్ఐ సభ్యుల విజ్ఞప్తి



**కడప మన జనప్రగతి జూన్ 25:**–కడప నగరంలోని సీఎస్ఐ హైస్కూల్ ప్రాంగణంలో చేపడుతున్న నిర్మాణాలను తక్షణమే నిలిపివేసి విచారణ జరపాలని సీఎస్ఐ రాయలసీమ డయాసిస్‌కు చెందిన పలువురు సభ్యులు జిల్లా కలెక్టర్, మున్సిపల్ అధికారులను కోరారు. ఈ మేరకు రాజారెడ్డి వీధిలోని కృపా చర్చిలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఎస్ఐ రాయలసీమ డయాసిస్ రిటైర్డ్ డివిజనల్ చైర్మన్ రేవరేండ్ కేడీ ఐక్యతరావు,చర్చి సభ్యులు బండి రవికుమార్,డానియల్ ప్రదీప్,దేవసహాయం మాట్లాడారు.సీఎస్ఐ రాయలసీమ డయాసిస్‌కు చెందిన ఆస్తులు అన్యాక్రాంతం అవుతున్నాయని, హైస్కూల్ ప్రాంగణంలో జరుగుతున్న నిర్మాణాలపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ చర్యలు తీసుకోలేదని వారు ఆరోపించారు. సంబంధిత స్థలానికి హక్కులు లేని వ్యక్తులకు నిర్మాణాలకు అనుమతులు ఎలా మంజూరు చేశారో అధికారులు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.డయాసిస్ ఆస్తుల నిర్వహణలో అక్రమాలు చోటుచేసుకున్నాయని, కోట్ల రూపాయల విలువైన ఆస్తులు, నిధుల వినియోగంపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. తమ ఫిర్యాదులపై స్పందన లేకపోవడంతో పాటు, కొందరు సభ్యులు వేధింపులకు గురవుతున్నారని కూడా ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా కలెక్టర్, మున్సిపల్ అధికారులు తక్షణం జోక్యం చేసుకుని సీఎస్ఐ రాయలసీమ డయాసిస్ ఆస్తుల పరిరక్షణకు చర్యలు తీసుకోవడంతో పాటు, హైస్కూల్ ప్రాంగణంలో జరుగుతున్న నిర్మాణాలపై పూర్తి స్థాయి విచారణ నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు.

# సాయికృష్ణ కేసును సీబీఐతో విచారించాలి:రాచమల్లు డిమాండ్



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి జూన్ 25:**–సాయికృష్ణ కేసులో పలు అనుమానాలు నెలకొన్నాయని, రాష్ట్ర పోలీసు శాఖ కాకుండా స్వతంత్ర సంస్థ అయిన సీబీఐతో దర్యాప్తు జరిపితేనే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు.గురువారం ప్రొద్దుటూరులోని దొరసానిపల్లెలో తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.సాయికృష్ణపై రెండు నాన్‌బెయిలబుల్ వారెంట్లు ఉన్నాయని చెబుతున్నప్పటికీ, అదుపులోకి తీసుకున్న అనంతరం చట్ట ప్రకారం కోర్టులో హాజరుపరిచారా లేదా అనే విషయంపై స్పష్టత లేదన్నారు. మార్కాపురం నుంచి టాస్క్‌ఫోర్స్ పోలీసులు తీసుకొచ్చిన తర్వాత ఏమి జరిగిందనే అంశంపై ఇప్పటికీ అనేక ప్రశ్నలు మిగిలి ఉన్నాయని పేర్కొన్నారు.అక్రమ నిర్బంధం, కస్టడీ మరణం, మృతదేహం మాయం, సీసీటీవీ దృశ్యాల గల్లంతు వంటి ఆరోపణలు అత్యంత తీవ్రమైనవని, వీటిపై పూర్తి స్థాయిలో విచారణ జరగాల్సిన అవసరం ఉందన్నారు. తొలుత హైకోర్టులో పోలీసులు సాయికృష్ణను అరెస్టు చేయలేదని చెప్పి, అనంతరం కేసు మలుపు తిరగడం అనుమానాలకు తావిస్తోందన్నారు.సాయికృష్ణ తల్లి హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేసిన తర్వాతే ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిందని తెలిపారు. కేసు రిమాండ్ నివేదికలో కేవలం సీఐ నాగరాజు పేరు మాత్రమే ఉండడం ఆశ్చర్యకరమని, ఇతరుల పాత్రపైనా సమగ్ర విచారణ జరగాలని డిమాండ్ చేశారు. మృతదేహం ఎక్కడ, ఎలా లభించింది, మరణానికి దారితీసిన పరిస్థితులు ఏమిటన్న దానిపై స్పష్టత రావాల్సి ఉందన్నారు.సీబీఐ దర్యాప్తు ద్వారా సూత్రధారులు, పాత్రధారులు ఎవరో బయటపడి బాధ్యులపై చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ నెల 29న కోర్టులో జరిగే విచారణ సందర్భంగా పూర్తి నిజాలు వెలుగులోకి రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సాయికృష్ణ కుటుంబానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని రాచమల్లు శివప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు.

# కాపుల అభ్యున్నతిపై చర్చ జరగాలి.. రాజకీయాలపై కాదు: జ్యోతుల నెహ్రూ

- కాపుల మధ్య చీలిక తెచ్చేందుకే వైసీపీ నేతల ప్రయత్నాలు
- కాపు సంక్షేమానికి టీడీపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం




**కాకినాడ మన జనప్రగతి జూన్ 25:**–కాపు సామాజిక వర్గం అభ్యున్నతి, సంక్షేమం, విద్యాఉపాధి అవకాశాల పెంపు వంటి అంశాలపై చర్చించాల్సిన సమావేశాన్ని వైసీపీ నేతలు రాజకీయ వేదికగా మార్చుకున్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు,జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల వెంకట అప్పారావు (నెహ్రూ) విమర్శించారు. కాపు సమాజం అభివృద్ధికి అవసరమైన కార్యాచరణపై కాకుండా రాజకీయ విమర్శలకే పరిమితమవడం దురదృష్టకరమన్నారు.గురువారం కాకినాడ జిల్లా టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాపు సమాజానికి నిజమైన మేలు నాటి ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య హయాంలోనూ,ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనూ జరిగిందన్నారు. కాపులకు రిజర్వేషన్లు కల్పించే విషయంలో టీడీపీ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల ద్వారా కూడా ప్రయోజనాలు కల్పించామని తెలిపారు.అధికారంలో ఉన్నప్పుడు కాపు సంక్షేమం,రిజర్వేషన్లు,కార్పొరేషన్ బలోపేతం వంటి అంశాలపై వైసీపీ నేతలు ఎందుకు మాట్లాడలేదని జ్యోతుల ప్రశ్నించారు. ఇప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ కాపు సామాజిక వర్గీయులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.టీడీపీ హయాంలో కాకినాడలో కాపు కళ్యాణ మండపం, జగ్గంపేటలో కాపు భవనం నిర్మాణం జరిగాయని,గోకవరంలో కాపు భవనం నిర్మాణానికి కూడా చర్యలు ప్రారంభించామని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని, కాపు కార్పొరేషన్‌తో పాటు ఇతర కార్పొరేషన్లకు కూడా త్వరలో నిధులు విడుదల చేయనున్నట్లు వెల్లడించారు.ఈ సమావేశంలో టీడీపీ నాయకులు పెంకే శ్రీనివాస్ బాబా, సుంకర పావని, రామదేవు సీతయ్యదొర, ఉండవల్లి వీర్రాజు, గుండు శ్రీనివాసరావు, దేవు వెంకన్న, బోళ్ళ కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# హుసేన్ హుసేన్ దర్గా కార్యక్రమం ఘనంగా నిర్వహణ



**కూకట్‌పల్లి మన జనప్రగతి జూన్ 25:**–దీనబంధు కాలనీ రోడ్ నెం.9లో హుసేన్ హుసేన్ దర్గా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కాలనీ అధ్యక్షుడు మహేందర్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్.డి. సలీం,ఎస్.డి. హుస్సేన్,చాంద్ బీ,ఇమామ్,చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు. కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఆధ్యాత్మికవాతావరణంలోభక్తిశ్రద్ధలతో కార్యక్రమం కొనసాగింది.

# సుండుపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా సురేష్ రెడ్డి బాధ్యతల స్వీకరణ



**సుండుపల్లి మన జనప్రగతి జూన్ 25:**సుండుపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా సురేష్ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు.గతంలో ప్రొద్దుటూరు ట్రాఫిక్ సీఐగా విధులు నిర్వహించిన ఆయన బదిలీపై సుండుపల్లికి వచ్చారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడిన సీఐ సురేష్ రెడ్డి,సుండు పల్లి సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. జూదం,గంజాయి వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలకు పోలీసు సేవలు మరింత చేరువయ్యేలా పనిచేస్తామని, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు. ప్రజల సహకారంతో నేరరహిత సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని సీఐ సురేష్ రెడ్డి తెలిపారు.


# లక్ష్మీ గణపతి ఆలయంలో ఘనంగా వార్షికోత్సవం

- ప్రత్యేక పూజలలో పాల్గొన్న రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి మన జనప్రగతి జూన్ 25:**–హాఫీజ్ పేట్ డివిజన్,హుడా కాలనీలోనీ లక్ష్మీ గణపతి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలలో ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కోరిన కోరికలు తీర్చే శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులకు,కాలనీ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు,లక్ష్మీ గణపతి స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నానన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి పద్మ, నాయకులు విష్ణు,శ్రీనివాస్ యాదవ్ భక్తులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేంపల్లెలో ఘనంగా మొహరం పీర్ల ఊరేగింపు



**వేంపల్లె మన జనప్రగతి జూన్ 25:**–వేంపల్లె పట్టణంలో మొహరం పండుగ సందర్భంగా గురువారం పీర్ల ఊరేగింపును భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిలేకంపల్లి,వీరన్నగట్టుపల్లి,బిడాలమిట్ట, మదర్ షా వలి పీర్,అమ్మవారి శాల వీధి ప్రాంతాలకు చెందిన పీర్లను ప్రత్యేకంగా పూలతో అలంకరించి ఊరేగింపుకు తీసుకువచ్చారు.ముస్లిం యువకులు పీర్లను భుజాలపై మోసుకుంటూ పట్టణ ప్రధాన వీధుల్లో భక్తి భావంతో ఊరేగించారు. నాలుగు రోడ్ల కూడలి వద్ద ప్రారంభమైన ఈ ఊరేగింపు కడప రోడ్డు, కాపు వీధి, మెయిన్ బజార్, గాంధీ రోడ్డు మీదుగా కొనసాగింది.ఊరేగింపు సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పట్టణ ప్రజలు మార్గమధ్యంలో పీర్లకు నమస్కరించి మొక్కులు చెల్లించుకున్నారు. మొహరం వేడుకలు ప్రశాంత వాతావరణంలో,సంప్రదాయబద్ధంగా నిర్వహించబడటంతో పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## ఆకుల కుటుంబ నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న సుగవాసి ప్రసాద్ బాబు



**గాలివీడు మన జనప్రగతి జూన్ 25:**-గాలివీడు పట్టణంలోని గౌతమ్ స్కూల్ సందులో ఆకుల కృష్ణారెడ్డి, రెడ్డమ్మ దంపతుల నూతన గృహప్రవేశ మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి రాజంపేట పార్లమెంట్ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు, టీటీడీ పాలక మండలి మాజీ సభ్యుడు సుగవాసి ప్రసాద్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతన గృహంలోకి అడుగుపెట్టిన కుటుంబ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేస్తూ, భగవంతుని కృపతో ఈ గృహం సుఖసంతోషాలు,ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, శాంతి సమృద్ధులతో కళకళలాడాలని ఆకాంక్షించారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొని ఆశీర్వదించారు. కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఆకుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కడప పార్లమెంటు సమాచార సేకరణ కమిటీ సభ్యులుగా ఆలూరు ముని జగదీష్



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జూన్ 25:** కడప పార్లమెంటు సమాచార సేకరణ కమిటీ సభ్యులుగా పులివెందుల కు చెందిన జనసేన పార్టీ నాయకులు ఆలూరు ముని జగదీష్ బాబు ఎన్నికయ్యారు. ఈ మేరకు బుధవారం జనసేన పార్టీ కార్యాలయం నుంచి నియామకాలు అందాయి. ఈ సందర్భంగా గురువారం జగదీష్ మాట్లాడుతూ జనసేన పార్టీ తన మీద నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చినందుకు పార్టీ కోసం సాయశక్తులా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ పదవి రావడానికి సహకరించిన జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, కడప జిల్లా పార్లమెంటు అబ్జర్వర్ సి. మధుసూదన్ రెడ్డి మరియు జిల్లా లోని జనసేన నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అనిమెల కుటుంబ వివాహ వేడుకలో పాల్గొన్న సుగవాసి ప్రసాద్ బాబు



**రాయచోటి మన జనప్రగతి జూన్ 25:**-రాయచోటి పట్టణంలోని ఎస్ఆర్ కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించిన అనిమెల కుటుంబ వివాహ మహోత్సవంలో రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గ సీనియర్ టీడీపీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు పాల్గొన్నారు. సుండుపల్లి మండలం తిమ్మసముద్రం గ్రామం చింతలయ్యగారిపల్లెకు చెందిన అనిమెల నాగభూషణం కుమార్తె లావణ్య వివాహం వెంకట అరుణ్ కుమార్‌తో వైభవంగా జరిగింది. ఈ వేడుకకు హాజరైన సుగవాసి ప్రసాద్ బాబు నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం ఆనందం, ఆయురారోగ్యం, ఐశ్వర్యం, సుఖశాంతులతో నిండిపోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సుగవాసి ప్రసాద్ బాబుకు ఘన స్వాగతం పలికి కృతజ్ఞతలు తెలిపారు. వివాహ వేడుక ఆత్మీయ వాతావరణంలో ఘనంగా జరిగింది.

## ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు పోలియో రహిత భారతం మన లక్ష్యం

**పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేద్దాం: డాక్టర్ శాంత కుమార్**



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జూన్ 25:**జూన్ 28 ఆదివారం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి తల్లిదండ్రులు తమ ఐదేళ్ల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని బాకరాపురం పట్టణ ప్రాథమిక వైద్యులు డాక్టర్ శాంత కుమార్ పిలుపునిచ్చారు. పులివెందుల పట్టణంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు,అంగన్‌వాడీ సిబ్బంది,ఆరోగ్య శాఖ అధికారులు మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో పల్స్ పోలియోపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శాంత కుమార్ మాట్లాడుతూ పోలియో నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు. జననం నుండి ఐదేళ్ల లోపు వయస్సు గల ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం ద్వారా భవిష్యత్ తరాలను పోలియో వ్యాధి నుంచి పూర్తిగా రక్షించవచ్చన్నారు. గ్రామాలు, పట్టణాల్లో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాలను ప్రజలు వినియోగించుకుని తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ర్యాలీలో క్లస్టర్ అధికారి సతీష్ కుమార్,ఏఎన్ఎం సూపర్వైజర్ కృష్ణవేణి,స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు,ల్యాబ్ టెక్నీషియన్ నరేష్,వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు,అంగన్‌వాడీ సిబ్బంది మరియు ఆరోగ్య శాఖ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు.

## జియో మైసూర్ గోల్డ్ ప్రాజెక్టు ఘనత వైఎస్సార్ ప్రభుత్వానిదే

- మాజీ ఎమ్మెల్యే కంగాటి కంగాటి శ్రీదేవమ్మ
- పత్తికొండ అభివృద్ధిపై టీడీపీ నేతలు సమాధానం చెప్పాలి
- టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ తరలింపుతో రైతులకు నష్టం



**పత్తికొండ మన జనప్రగతి జూన్ 25:**-కర్నూలు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ జిల్లా అధ్యక్షుడు ఎస్.వి. మోహన్ రెడ్డితో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. జొన్నగిరి జియో మైసూర్ గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టు ఆలోచన 2004లో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి హయాంలో ప్రారంభమైందని,అప్పటి గనుల శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారని శ్రీదేవమ్మ తెలిపారు. 2007లో నోటిఫికేషన్ వెలువడిన తర్వాత జియో మైసూర్ సంస్థ సర్వేలు, భూసేకరణ, అనుమతులు, నిర్మాణ పనులు పూర్తి చేసి 2023 నాటికి ప్రాజెక్టును సిద్ధం చేసిందన్నారు. దాదాపు రెండు దశాబ్దాల చరిత్ర ఉన్న ఈ ప్రాజెక్టును పూర్తిగా ప్రస్తుత ప్రభుత్వ ఘనతగా చెప్పడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని విమర్శించారు. పత్తికొండ అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమైందన్న వ్యాఖ్యలను ఖండిస్తూ, తమ ప్రభుత్వ హయాంలో 68 చెరువులకు నీటి సరఫరా,వెల్దుర్తికి శాశ్వత మంచినీటి పరిష్కారం, 30 పడకల ఆసుపత్రి,రెవెన్యూ డివిజన్ ఏర్పాటు,గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాల నిర్మాణం చేపట్టామని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా ప్రతి అర్హ కుటుంబానికి అందించామని తెలిపారు. టమోటా రైతుల ప్రయోజనాల కోసం అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మంజూరు చేసిన టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ పనులను పత్తికొండ హోసూరు రోడ్డులో ప్రారంభించామని, అయితే ఆ ప్రాజెక్టును కనకదిన్నె ప్రాంతానికి తరలించడం వల్ల ఆలూరు,ఆస్పరి,తుగ్గలి,మద్దికేర,ప్యాపిలి ప్రాంత రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో రాష్ట్ర, జిల్లా పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులకు జైలు శిక్ష తప్పదు

**- ట్రాఫిక్ సీఐ శ్రీనివాసరావు హెచ్చరిక**



**కూకట్‌పల్లి మన జనప్రగతి జూన్ 25:**-మైనర్ల చేతికి వాహనాలు ఇచ్చి రోడ్లపైకి పంపించే తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని బాలానగర్ ట్రాఫిక్ సీఐ శ్రీనివాసరావు హెచ్చరించారు. బాలానగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐడీపీఎల్ కాలనీ వద్ద నిర్వహించిన ప్రత్యేక వాహన తనిఖీల సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తనిఖీల్లో పత్రాలు సక్రమంగా లేని వాహనాలు, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడిపిన వాహనాలు, నంబర్ ప్లేట్లు లేని వాహనాలు, హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తున్న వాహనదారులను గుర్తించి జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, రహదారి భద్రతా నిబంధనలు పాటించాలని సూచించారు. "మీ కోసం ఇంటి వద్ద కుటుంబ సభ్యులు ఎదురుచూస్తుంటారు. కాబట్టి నిర్లక్ష్యంగా వాహనాలు నడపవద్దు" అని ఆయన అన్నారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి స్టేషన్ బెయిల్ ఇచ్చే అవకాశం ఉన్నప్పటికీ, వాహనాన్ని అందించిన తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుని జైలు శిక్ష విధించే అవకాశముందని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆయన కోరారు.



## సీనియర్ సిటిజనులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తాం

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీల వెంకట శేషాద్రి
- శారద వృద్ధాశ్రమంలో న్యాయ విజ్ఞాన సదస్సు





**పత్తికొండ మన జనప్రగతి జూన్ 25:**-కన్నబిడ్డల నిరాధరణకు గురై వృద్ధాశ్రమాల్లో ఆశ్రయం పొందుతున్న వృద్ధులు, సీనియర్ సిటిజనులకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తరఫున ఉచిత న్యాయ సహాయం అందిస్తామని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీల వెంకట శేషాద్రి తెలిపారు. గురువారం పత్తికొండలోని శారద వృద్ధాశ్రమంలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ల హక్కులు, వారికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ సేవలు, న్యాయ పరిరక్షణ అంశాలపై అవగాహన కల్పించారు. వృద్ధులకు ఎలాంటి న్యాయపరమైన సమస్యలు ఉన్నా మండల న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని, అవసరమైన ఉచిత న్యాయ సహాయం అందజేస్తామని తెలిపారు. అనంతరం పత్తికొండ సబ్‌జైలును తనిఖీ చేసిన ఆమె, ఖైదీలతో మాట్లాడి వారి కేసుల పురోగతి, న్యాయవాదుల ఏర్పాటు, జైలులో అందుతున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. న్యాయవాదులను ఏర్పాటు చేసుకునే ఆర్థిక స్థోమత లేని వారికి ఉచిత న్యాయవాదులను అందించి కేసుల పరిష్కారానికి సహకరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ జూనియర్ సివిల్ జడ్జి జోష్నాదేవి, బార్ అసోసియేషన్ ప్రతినిధి శివరాం, ప్యానల్ న్యాయవాదులు నగేష్,దామోదరాచారి,హరికృష్ణాచారి, లోక్ అదాలత్ క్లర్క్ రాఘవేంద్ర, సబ్‌జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓయూ రసాయన శాస్త్ర విభాగంలో అక్రమాలపై ఉన్నత స్థాయి కమిటీ వేయాలి: ఏఐఎస్ఎఫ్



**హైదరాబాద్ మన జనప్రగతి జూన్ 25:-** ఉస్మానియా విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగంలో పీహెచ్‌డీ విద్యార్థుల డిజైన్ సెమినార్ల నిర్వహణలో అక్రమాలు, అధికార దుర్వినియోగం జరిగాయని ఆరోపిస్తూ వాటిపై ఉన్నత స్థాయి కమిటీతో విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, ఓయూ కార్యదర్శి ఐ.లెనిన్ డిమాండ్ చేశారు. గురువారం ఆర్ట్స్ కాలేజ్ వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ఒక పీహెచ్‌డీ విద్యార్థికి డిజైన్ సెమినార్ నిర్వహించకుండానే పూర్వ తేదీతో నివేదిక జారీ చేశారని ఆరోపించారు. డిజైన్ సెమినార్లు పూర్తి చేయని సుమారు 80 మంది విద్యార్థులకు అవకాశం నిరాకరించినప్పటికీ, ఒక విద్యార్థికి ప్రత్యేక మినహాయింపు ఇవ్వడంపై అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై వైస్ ఛాన్సలర్ తక్షణమే జోక్యం చేసుకుని నిష్పాక్షిక విచారణ జరిపించాలని, ఆరోపణలు నిజమైతే బాధ్యులైన ప్రొఫెసర్లను సస్పెండ్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

## లోపట్నూతలలో బాలిక అనుమానాస్పద మృతి



**లింగాల మన జనప్రగతి 25-** లింగాల మండల పరిధిలోని లోపట్నూతల గ్రామంలో ఒక బాలికను చంపి నీళ్లలో పడవేసిన గుర్తుతెలియని వ్యక్తులు. లోపట్నూతుల గ్రామానికి చెందిన సృజన, రామాచారి దంపతులు కూమార్తె నిత్విక(4 )బాలిక ను 500 లీటర్ల నీళ్ల డ్రమ్ములో చంపివేశార లేక పొరపాటున జారి డ్రమ్ములో పడి ఊపిరాడక చనిపోయిందా అనే విషయంపై లింగాల పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి తల్లిదండ్రులను విచారిస్తున్నారు.

## ఘనంగా ముగిసిన ఈడీగ పల్లె పీర్లగుండం

**వీరబల్లి,మన జనప్రగతి జూన్ 25 :-** మండల పరిధిలో వీరబల్లి ఈడిగపల్లి మొహరం పండగ సందర్భంగా బుధవారం రాత్రి పీర్లగుండంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అగ్నిగుండం నిర్వహించి అందులో భక్తులు ప్రవేశించారు. భక్తుల, ప్రజల కాలక్షేపం కోసం వివిధ సంస్కృతి కార్యక్రమాలు, కోలాటాలు చెక్క భజనలు నిర్వహించారు. భక్తులు తమ మొక్కుబడును తీర్చుకొనుటకు చాందిని బండ్లు, ఎండి గొడుగులు తీసుకుని వచ్చి పీర్లు కు సమర్పించారు. మరికొందరు భక్తులు చాందిని బండ్లుకట్టి మొక్కుబడులు తీర్చుకున్నారు. అగ్నిగుండం చుచ్చుటకు చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రాంతాల మండలాల నుండి భక్తులు ప్రజలు తరలివచ్చారు. గుర్రప్ప గారి పల్లె పంచాయతీ తురకపల్లె గ్రామం నుండి పేర్లు రావడంతో , ఈడుగా పల్లి పీర్లతో సలాం అందుకుని ఊరంతా మరువనతో వెళ్లి తిరిగి వెళ్ళిపోవడం జరిగింది.



మన జనప్రగతి
తెలుగు దినపత్రిక
26 - 06 - 2026

# స్వాతి నక్షత్రం సందర్భంగా నరసింహ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి జూన్ 25:**-స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకుని గురువారం ప్రొద్దుటూరు పట్టణం,మండల పరిధిలోని నరసింహ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.పట్టణంలోని వైఎంఆర్ కాలనీలోని సత్యనారాయణ స్వామి ఆలయంలో కొలువైన సుదర్శన నరసింహ స్వామికి, సినీ హబ్ సమీపంలోని మహాలక్ష్మి సమేత నృసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక ఆరాధనలు నిర్వహించారు. అలాగే మండలంలోని నరసింహాపురం గ్రామంలోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో కూడా స్వాతి నక్షత్రం సందర్భంగా విశేష పూజలు జరిగాయి.ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయాలకు చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేయగా, నరసింహాపురం ఆలయంలో అన్నప్రసాద సేవను భక్తులకు అందించారు. స్వాతి నక్షత్రం సందర్భంగా ఆలయాలు భక్తులతో సందడిగా మారాయి.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ వేగవంతం చేయాలి

**ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డితో డాక్టర్ వి.ఎస్ ముక్తియార్ భేటీ**



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి జూన్ 25:**-ప్రొద్దుటూరు శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డిని ఏపీ స్టేట్ షేక్ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్,టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వి.ఎస్ ముక్తియార్ గురువారం ఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, పురపాలక మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజలకు అందుతున్న సేవలపై ఇద్దరూ విస్తృతంగా చర్చించారు. అలాగే ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) ద్వారా మంజూరైన బిల్లులు, అర్హులైన లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు.అర్హులైన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు త్వరితగతిన అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కార్యాలయానికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ప్రజలకు సకాలంలో సహాయం అందించి, సంక్షేమ పథకాల ఫలాలు వేగంగా చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ సమావేశంలో ప్రొద్దుటూరు పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కె. ఖలీల్ భాష పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలు

**- రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ ధారావత్ మోహన్**



**కల్లూరు, మన జనప్రగతి జూన్ 25:**కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని కిష్టయ్య బంజర గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమం గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధారావత్ మోహన్ రిబ్బన్ కట్ చేసి గృహ ప్రవేశాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాలకు గౌరవప్రదమైన నివాస సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి అర్హ కుటుంబానికి సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోట్రు అర్జున్‌రావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ ఉస్మాన్, కల్లూరు మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణారెడ్డి, మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు పాల్గొన్నారు.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు యాసా నాగమణి శ్రీకాంత్, ఉబ్బన రాంబాబు, నోటి కృష్ణారెడ్డి, జంగం నరసింహరావు, బైర్ల కాంతారావు తదితరులు హాజరయ్యారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో బాలల భద్రత,సైబర్ నేరాలపై అవగాహన



**కలకడ మన జనప్రగతి జూన్ 25:**-కలకడ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో గురువారం విద్యార్థినుల భద్రత, చట్టాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలకడ సీఐ లక్ష్మన్న, ఎస్సై రామాంజనేయులు పాల్గొని బాలల భద్రత, బాల్య వివాహాల నివారణ, పోక్సో చట్టం, సైబర్ నేరాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికలు తమ హక్కులు,చట్టపరమైన రక్షణలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, ప్రేమ పేరుతో మోసాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, తెలియని వ్యక్తులతో స్నేహాలు చేయడం, వ్యక్తిగత వివరాలు పంచుకోవడం, అనుమానాస్పద లింకులు తెరవడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. సైబర్ మోసాలు, ఆన్‌లైన్ వేధింపులు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని చెప్పారు.అత్యవసర పరిస్థితుల్లో డయల్-112, చైల్డ్ హెల్ప్‌లైన్-1098, సైబర్ హెల్ప్‌లైన్-1930 సేవలను వినియోగించాలని సూచించారు.అనంతరం విద్యార్థినుల సందేహాలకు సమాధానాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు. విద్యార్థినుల్లో చట్టాలపై అవగాహన, భద్రత పట్ల బాధ్యత పెంపొందించడంలో ఈ కార్యక్రమం ఉపయోగకరంగా నిలిచింది.

# అఖండ గిత్త అదరహో...


**• పులివెందుల పోటీల్లో ప్రత్యేక ఆకర్షణ • యజమానికి ఘన సన్మానం**



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జూన్ 25:**వేముల మండలంలోని భూమయ్య గారి పల్లె వద్ద ఉన్న గట్టు లక్ష్మీనరసింహ స్వామివారి ఆలయ వద్ద గిత్తల పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ పోటీలలో అఖండ సినిమా లోనీ షూటింగ్లో పాల్గొన్న గిత్త పాల్గొనడం జరిగింది.ఈ గిత్త ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ పోటీలలో పోటీలో పాల్గొన్న అఖండ మూవీ లో గిత్త కి మరియు గిత్త యజమానికి వేముల జడ్పిటిసి బయపు రెడ్డి,వేంపల్లి ఇంచార్జ్ రవి, యుసీఐఎ జనరల్ మేనేజర్ సుమన సర్కార్ సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పోటీలలో ప్రత్యేక ఆకర్షణ గా నిలిచిన గిత్త పాల్గొన్నందుకు చాలా ఆనందంగా ఉందని అలాగే భగవంతుని ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డి జి ఎం కిషోర్ భగత్,ప్రభాస్ రంజన్,మైన్స్ మేనేజర్ శ్రీను,కోటేశ్వర రావ్,యుసిఐల్ వాసు,ఎలవర్శన్,కృపాకర్, జె.యన్.టీ.యు ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్,సాయి,వినోద్,గౌతం,సాంబశివ రెడ్డి పాల్గొన్నారు.

# పరకాల సబ్ జైలులో ఖైదీలతో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ

**పరకాల, మన జనప్రగతి జూన్ 25:**మాదకద్రవ్యాల వినియోగ నిర్మూలనపై అవగాహన కల్పించేందుకు పరకాల సబ్ జైలులో గురువారం ఖైదీలందరితో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరకాల పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ క్రాంతి కుమార్ హాజరై ఖైదీలకు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సబ్ జైలు సూపరింటెండెంట్ ఎన్. ప్రభాకర్ రెడ్డి, జైలు సిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ క్రాంతి మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును దెబ్బతీస్తుందని, సమాజానికి తీవ్ర హాని కలిగిస్తుందని అన్నారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవనం గడపాలని సూచించారు.సూపరింటెండెంట్ ఎన్. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ జైలు నుండి విడుదలైన తర్వాత కూడా మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, సమాజంలో గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని ఖైదీలకు సూచించారు.కార్యక్రమం ముగింపులో ఖైదీలు మాదకద్రవ్యాలను వినియోగించబోమని, ఇతరులను కూడా వాటికి దూరంగా ఉండేలా చైతన్యం కల్పిస్తామని ప్రతిజ్ఞ చేశారు.



# శ్రీ యోగానంద నరసింహ స్వామికి స్వాతి పూజలు





**ఆళ్లగడ్డ మన జనప్రగతి జూన్ 25:** శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జన్మ నక్షత్రమైన స్వాతిని పురస్కరించుకొని మం డలంలోని కోట కందుకూరు గ్రామ సమీపంలో ఉన్న శ్రీ యోగానంద నర్సింహ స్వామికి భక్తుల నుంచి విశేష పూజలు జరిగాయి. ఉదయాన్నే శ్రీ యోగా నరసింహ స్వామికి అర్చకులు పంచామృత అభిషేకాలు జరిపించారు. అనంతరం స్వామిని పట్టువస్త్రాలు, పూలమాలతో అలంకరించి పూజల నిర్వహించారు. స్వామి దర్శనానికి వచ్చిన భక్తులకు నిర్వాహకులు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఆళ్లగడ్డ గ్యాస్ పుల్లయ్య బృందంచే భజన కార్యక్రమం జరిగింది.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**- డోన్ ఎమ్మెల్యే కోట్లకు కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు**



**బేతంచెర్ల మన జనప్రగతి జూన్ 25:** బేతంచెర్ల మండలం ఆర్ ఎస్ రంగాపురం లోని కొండపేట లో నూతన సీసీ రోడ్డు పనులు గురువారం పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ... మేము సీసీ రోడ్డు లేక నానా ఇబ్బందులకు గురి అయ్యామన్నారు. మా సమస్య డోన్ ఎం ఎల్ ఏ కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి ద్రుష్టి కి వెళ్ళగా, ఆయన చోరువతో మండల టీడీపీ కన్వీనర్ ఉన్నం. ఎల్ల నాగయ్య సహకారం తో 10లక్షల రూపాయల వ్యయం తో నూతన సీసీ రోడ్డు పనులు ప్రారంభించరన్నారు. దింతో డోన్ ఎం ఎల్ ఏ కొట్ల కు మరియు ఎల్ల నాగయ్య కు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో నంద్యాల జిల్లా టీడీపీ ఎస్సీ సెల్ అధికార ప్రతిని ధి లొడ్డ. శేఖర్, టీడీపీ నాయకులు ఎల్లయ్య ఈ ఏ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వెదుర్ల నాగేశ్వరరావు ప్రథమ వర్ధంతి

**• సుధాకర్, ప్రసాదు సురేష్ కొవ్వొత్తులతో ఘన నివాళులు**



**సిరివెళ్ల మన జనప్రగతి జూన్ 25:**మండల పరిధిలోని మేజర్ పంచాయతీ ఎర్రగుంట్ల గ్రామంలో వెదుర్ల నాగేశ్వర రావు ప్రధమ వర్ధంతిని వెదుర్ల సుధాకర్, ప్రసాద్, సురేషు వారి కుటుంబ సభ్యులు చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు.ఈయన గతంలో కళావృత్తి, కథానాయకుడు ,మహా నాయకుడిగా, డ్రామా, చెక్కభజన గురువు గా, రాజకీయ నేత గా ఎన్నో ప్రైవేటు, ప్రభుత్వ ప్రశంసలు పొంది, పేరు ,ప్రఖ్యాతలు తాలూకా, జిల్లా స్థాయిలో నిలిచిపోయాయి. ఈ ప్రధమ వర్ధంతి సందర్భంగా అభిమా నులు, తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు, ఘనంగా కొవ్వొత్తులతో నివాళుల ర్పిం చారు. ఈయన తో గడిపిన మధుర జ్ఞాపకాలు అను నిత్యం అభిమానులు, శిష్యులు ఈయన చేసిన మంచి పనులను గుర్తు చేసుకున్నా రు. ప్రతి సంవత్సరం ఇలాంటి వర్ధంతిని కొనసాగిస్తామని ఆయన కుటుంబ సభ్యులు వ్యక్తం చేశారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు ముస్తాబవుతున్న మంగంపేట

### సభాస్థలి, హెలిపాడ్,పార్కింగ్ ఏర్పాట్లపై అధికారులతో కలిసి సమీక్షించిన ముక్కా రూపానంద రెడ్డి,ఎమ్మెల్యే అరవ శ్రీధర్





**రైల్వే కోడూరు మన జనప్రగతి జూన్ 25:** తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గ పరిధిలోని ఓబులవారిపల్లి మండలం ముక్కవారిపల్లి పంచాయతీ మంగంపేట వద్ద జూలై 2న అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న వీబీ రాంజీ గ్రామీణ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం కోసం ఏర్పాట్లు వేగవంతమయ్యాయి. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ హాజరుకానున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేపడుతోంది. ఈ నేపథ్యంలో గురువారం రైల్వేకోడూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి,కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి, రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ఆర్డీవో రామ్మోహన్, డీఎస్పీ వై.శ్రీనివాసరావు తదితర అధికారులు సభాస్థలి, హెలిపాడ్, వాహనాల పార్కింగ్ ప్రదేశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సభకు లక్షలాది మంది ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు కల్పించే దిశగా అధికారులకు పలు సూచనలు చేశారు. సభా ప్రాంగణంలో తాగునీరు, వైద్య శిబిరాలు, మొబైల్ మరుగుదొడ్లు, ప్రత్యేక విశ్రాంతి కేంద్రాలు, విద్యుత్ సరఫరా, సౌండ్ సిస్టమ్, మీడియా గ్యాలరీ, వీఐపీ మరియు సాధారణ ప్రజల కోసం వేర్వేరు ప్రవేశ మార్గాల ఏర్పాటుపై చర్చించారు. అలాగే ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యామ్నాయ రహదారులు, వాహనాల మళ్లింపు ప్రణాళికలు, బస్సుల పార్కింగ్ స్థలాల ఏర్పాటుపై సమగ్ర ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. భద్రతా పరంగా పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి పర్యటన నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లు, సీసీ కెమెరాల ఏర్పాటు, చెక్‌పోస్టులు, ప్రత్యేక పోలీసు బృందాల నియామకంపై అధికారులు దృష్టి సారించారు. హెలిపాడ్ ప్రాంతంలో భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయనున్నట్లు తెలిపారు. మంగంపేట ప్రాంతానికి సంబంధించిన బ్లూప్రింట్‌ను పరిశీలించిన అధికారులు సభకు విచ్చేసే ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సులభంగా చేరుకునే విధంగా అన్ని మార్గాలను అనుసంధానం చేయాలని నిర్ణయించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తున్నారని నాయకులు పేర్కొన్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు. జూలై 2న జరిగే ఈ కార్యక్రమం రైల్వేకోడూరు నియోజకవర్గ అభివృద్ధి చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# అవుట్‌కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ అమలు.. ఏఐ ఆధారిత సిలబస్‌కు వైవీయూ శ్రీకారం

### విద్యార్థుల ఉపాధి అవకాశాలే లక్ష్యంగా విద్యా సంస్కరణలు
### న్యాక్ గుర్తింపు కోసం సమష్టిగా కృషి చేయాలని వీసీ పిలుపు





**కడప మన జనప్రగతి జూన్ 25:**–యోగి వేమన విశ్వవిద్యాలయంలో (వైవీయూ) అవుట్‌కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ (ఓబీఈ)తో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత సిలబస్‌ను అమలు చేయనున్నట్లు ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ తెలిపారు. విశ్వవిద్యాలయ నూతన విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా గురువారం అన్నమాచార్య సెనేట్ హాల్‌లో ఆచార్యులు, సహాయ ఆచార్యులు, అకడమిక్ కన్సల్టెంట్లు, గెస్ట్ ఫ్యాకల్టీ, వివిధ సెల్‌ల డైరెక్టర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ సమావేశాలు నిర్వహించి ఏఐ కాంపోనెంట్‌తో కూడిన సిలబస్ రూపొందించాలని సూచించారు. విద్యార్థి కేంద్రిత విధానమైన అవుట్‌కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ అమలుతో కోర్సు పూర్తిచేసిన వెంటనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. వచ్చే ఏడాదిన్నరలో విశ్వవిద్యాలయం న్యాక్ అంచనాలకు వెళ్లనున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా, సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. నిర్వహణ కమిటీ, హెచ్‌ఆర్ ఆడిట్ కమిటీని త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అధ్యాపకులు పరిశోధన పత్రాలు ప్రచురించడం, పరిశోధన ప్రాజెక్టులు సాధించడంపై దృష్టి సారించాలని సూచించారు. ఏపీ పీజీ సెట్‌లో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులు వైవీయూలో ప్రవేశాలు పొందేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. విశ్వవిద్యాలయం మొత్తం వైఫై సౌకర్యం కల్పించేందుకు ఐటీ సెల్ యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ విద్యా సంవత్సరంలో ఐదు కొత్త కోర్సులను ప్రవేశపెట్టనున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం రాష్ట్రంలోని అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాల్లో వైవీయూ ఒకటిగా నిలిచిందని, సమృద్ధిగా ఉన్న బోధనా సిబ్బంది, పరిశోధనా సామర్థ్యం విశ్వవిద్యాలయానికి బలమని పేర్కొన్నారు. త్వరలో విడుదల కానున్న ఎన్‌ఐఆర్‌ఎఫ్ ర్యాంకింగ్స్‌లో వైవీయూ మెరుగైన స్థానం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి. శ్రీనివాస్ సమావేశాన్ని సమన్వయం చేస్తూ గత విద్యా సంవత్సరం విద్యా ప్రగతిని వివరించారు. సమావేశంలో ఆచార్యులు, సహాయ ఆచార్యులు, అకడమిక్ కన్సల్టెంట్లు, అలుమ్ని అసోసియేషన్ ప్రతినిధులు, గెస్ట్ ఫ్యాకల్టీ సభ్యులు పాల్గొన్నారు.

# చంద్రబాబు పాలన అన్ని రంగాల్లో విఫలమైంది

### రైతులను దగా చేసిన కూటమి ప్రభుత్వం
### టాపిక్ డైవర్షన్ రాజకీయాలు, అప్పుల పాలన
### విఫలమైన శాంతిభద్రతలు, వ్యవస్థల నిర్వీర్యం:
### మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జూన్ 25:**– ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన పరిపాలనలో రాష్ట్రాన్ని అదోగతి పాలు చేశారని వైస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. పులివెందులలోని వైఎస్ఆర్సిపి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు రాయలసీమ ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేశారని,హంద్రీనీవా,రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ వంటి కీలక ప్రాజెక్టులను నిలిపివేశారని ఆరోపించారు. పరిపాలన పరంగా అన్ని రకాలుగా విఫలమై,ఉమ్మడి రాష్ట్ర విభజనకు కారకుడై,అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేశారని మండిపడ్డారు. గతంలో వై.ఎస్.రాజశేఖరరెడ్డి,ఎన్టీ రామారావు,వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి చేసిన మంచి పనులను హేలన చేస్తున్నారని దుయ్యబట్టారు. పవిత్రమైన తిరుపతి లడ్డు ప్రసాదం వ్యవహారాన్ని సైతం చంద్రబాబు తన రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్నారని విమర్శించారు. వారానికి వేల కోట్ల రూపాయల అప్పులు చేస్తూ,ప్రభుత్వంపై ప్రశ్నించే వారిపై అక్రమంగా కేసులు బనాయిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలను మోసం చేయడానికి ఎప్పటికప్పుడు టాపిక్ డైవర్షన్ చేస్తున్నారని,కర్నూలు జిల్లా జొన్నగిరి గోల్డ్ మైన్స్ (బంగారు గనులు) గేమ్ చేంజర్ అంటూ ప్రగల్భాలు పలుకుతున్నారని అన్నారు. ఈ జొన్నగిరి బంగారు గనుల అన్వేషణ గత వైస్సార్సీపీ ప్రభుత్వ హయాంలోనే ప్రారంభమైందని శ్రీకాంత్ రెడ్డి స్పష్టం చేశారు. వైస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన గండికోట,రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ వంటి కీలక ప్రాజెక్టులను ప్రస్తుత కూటమి ప్రభుత్వం కేవలం రాజకీయ దురుద్దేశంతోనే నిలిపివేసిందని వైస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. రాయలసీమ జీవనశైలిని మార్చే ఇలాంటి ప్రాజెక్టులను ఆపేసి,మళ్లీ తమపైనే విమర్శలు చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ఉచిత విద్యుత్,ఉపాధి హామీ పథకం ద్వారా రాయలసీమలో మామిడి తోటలు బ్రహ్మాండంగా వృద్ధి చెందాయని గుర్తు చేశారు. అయితే ప్రస్తుత ప్రభుత్వ సహాయ నిరాకరణ వల్ల రోజుకు వందల ఎకరాల్లో మామిడి తోటలను రైతులు కొట్టేసుకునే దయనీయ పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాయలసీమలో దాదాపు 7 లక్షల టన్నుల తూతాపూరి మామిడి దిగుబడి ఉందని తెలిపారు. గత ప్రభుత్వం ఒత్తిడి తెచ్చి గిట్టుబాటు ధర కల్పిస్తే,ప్రస్తుత ప్రభుత్వం కేవలం 4 రూపాయలు ఇస్తామనడం రైతులకు ఏమాత్రం గిట్టుబాటు కాదని,కనీసం రూ.20 లైనా చెల్లించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి,ఆయన కుమారుడు,భాగస్వాములు హెలికాప్టర్ల కోసం పెట్టే ఖర్చంత కూడా రైతులకు ఇవ్వడం లేదని విమర్శించారు. కోడూరు,వీరబల్లి, రాయచోటి వంటి ఉమ్మడి కడప జిల్లాలోని ప్రధాన ప్రాంతాల్లో రైతులు గిట్టుబాటు ధర లేక తోటలను నరికి లారీలకు తరలిస్తున్నారని,దీనివల్ల పచ్చదనం కోల్పోయి పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. టమాటో,దోస సహా ఏ పంట వేసినా రాయలసీమ రైతులకు నష్టాలే మిగులుతున్నాయని అన్నారు. ప్రభుత్వ వ్యవస్థలను లావాదేవీల కోసం వాడుకుంటూ శాంతిభద్రతలను పూర్తిగా గాలికొదిలేశారని శ్రీకాంత్ రెడ్డి ఆరోపించారు. సాయికృష్ణ అనే వ్యక్తిని అత్యంత దారుణంగా హత్య చేసి,కనీసం శవం కూడా దొరకకుండా చేశారని విమర్శించారు. ఆ కన్నతల్లి కనీసం అంత్యక్రియలకైనా బూడిద ఇవ్వమని అడుగుతున్నా ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని, ఈ కేసులో పోలీసు వ్యవస్థ కోర్టును సైతం తప్పుదోవ పట్టిస్తోందని తీవ్రంగా ధ్వజమెత్తారు.

# దీనబంధు కాలనీలో పీర్లకు ప్రత్యేక పూజలు



**కూకట్‌పల్లి మన జనప్రగతి జూన్ 25:** వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలోని దీనబంధు కాలనీలో మొహరం సందర్భంగా ఏర్పాటు చేసిన పీర్లకు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని పీర్ల వద్ద ప్రార్థనలు చేసి అల్లాను స్మరించారు. మొహరం పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు, సామరస్యం మరియు సోదరభావం సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మన తెలంగాణ కూకట్‌పల్లి జోన్ ఇన్‌చార్జి ఎల్లకొండ జయకుమార్ గుప్త, మైనారిటీ సెల్ జాయింట్ సెక్రటరీ ఎస్.డి. సలీం, సీనియర్ నేత ఎస్.డి. హుస్సేన్, చాంద్ బీ, చాంద్ పాషా, ఎం.డి. ఇమామ్, ఎస్.డి. సోయల్, ఎస్.డి. సమీర్, ఎస్.డి. అయాన్, ఎం.డి. రెహన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చెడు అలవాట్లకు,మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి




**వేంపల్లె మన జనప్రగతి జూన్ 25:**–విద్యార్థులు చెడు అలవాట్లకు,మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వారి భవిష్యత్తు నాశనమవుతుందని వేంపల్లి పట్టణ సీఐ నరసింహులు అన్నారు. స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం యాంటీ డ్రగ్ అవేర్‌నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వాడకం వల్ల యువత జీవితాలు నాశనమవుతున్నాయని, విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. డ్రగ్స్ వాడకం, అమ్మకం చట్టరీత్యా నేరమని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు లేదా 1972 ఈగల్ క్లబ్ కి తెలియజేయాలని కోరారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.ఉష శ్రీ మాట్లాడుతూ విద్యార్థుల్లో చైతన్యం కలిగించేందుకే ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఈగల్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఓబుల్ రెడ్డి, డాక్టర్ సుధాకర్, డాక్టర్ నాగలక్ష్మి దేవి, డాక్టర్ మాధవరావు, ఫిజికల్ డైరెక్టర్ తేజేంద్ర, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పులివెందలలో వైఎస్ జగన్‌ను కలిసిన యువ నాయకుడు ముబారక్ అహ్మద్



**కలకడ మన జనప్రగతి జూన్ 25:**–ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పులివెందల పర్యటన సందర్భంగా కలకడకు చెందిన వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు ముబారక్ అహ్మద్ ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ పార్టీ బలోపేతంలో యువత కీలక పాత్ర పోషించాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి పార్టీ శ్రేణులు ఎల్లప్పుడూ ప్రజల్లో ఉంటూ, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు ధైర్యంగా ముందుకు సాగుతూ ప్రజలతో మమేకమై పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ముబారక్ అహ్మద్ మాట్లాడుతూ...వైఎస్ జగన్‌ను కలవడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షిస్తూ, పార్టీ అభివృద్ధికి తన వంతు కృషిని నిరంతరం కొనసాగిస్తానని తెలిపారు. వైఎస్సార్‌సీపీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకుడు షేక్ అస్ఫాక్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సేవే లక్ష్యంగా రెండు అంబులెన్సుల ప్రారంభం

### ప్రారంభోత్సవంలో పాల్గొన్న టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు సుగువాసి ప్రసాద్ బాబు



**అన్నమయ్య ప్రతినిధి మన జనప్రగతి జూన్ 25:** రాయచోటి పట్టణంలోని శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో మాసాపేట నారాయణ స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో,మాజీ ఎంపీ – మాజీ ఎమ్మెల్యే కీర్తిశేషులు సుగువాసి పాలకొండరాయుడు స్ఫూర్తితో ఆయన చిత్రపటంతో రెండు అంబులెన్సులను "ఎస్.ఎస్.పీ సేవా సర్వీస్" పేరిట పేద ప్రజల సేవార్థం అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమానికి రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగువాసి ప్రసాద్ బాబు ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి, కొబ్బరికాయ కొట్టి అంబులెన్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సుగువాసి పాలకొండరాయుడు ప్రజాసేవకు ప్రతీకగా నిలిచారని, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో పేద ప్రజలకు ఈ అంబులెన్స్ సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. సమాజ సేవలో ముందుండి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సుగువాసి ప్రవీణ్‌ను ప్రత్యేకంగా అభినందించిన ప్రసాద్ బాబు, ప్రజల అవసర సమయంలో అండగా నిలిచే "ఎస్.ఎస్.పీ సేవా సర్వీస్" మరెందరికో ప్రాణదాతగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, సేవా సంస్థ ప్రతినిధులు, భక్తులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

PRINTER, PUBLISHER AND OWNED BY **YADATI VIVEKANANDA REDDY YADAV**, AND PRINTED AT M/S GOKUL PUBLICATIONS, # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), PUBLISHED AT # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), Editor : YADATI VIVEKANANDA REDDY YADAV, E-Mail :manajanapragathi@gmail.com, Cell : 8125555507 RNI No : - APTEL/2021/80174